

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 1 | ది. 28-3-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 1 | Date : 28-3-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


## అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..




**అమరావతి,మార్చి 27 (వార్తాప్రభ) :** రేపు ఉదయం 11 గంటలకు ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరగనున్నట్లు స్పీకర్ తెలిపారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్న సీఎం చంద్రబాబు. అమరావతికి చట్టబద్ధతపై అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చ. అనంతరం తీర్మానాన్ని కేంద్రానికి కూటమి సర్కార్ పంపనున్నది. లితీర్మానం సమన్వయ బాధ్యతలు మంత్రులు లోకేష్, పయ్యావుల, నాదెండ్లకు అప్పగించారు.

# సంక్షోభం వస్తే మీ సన్నద్ధత ఎంత ?

## సీఎంల భేటీలో ప్రధాని మోడీ..!



**న్యూఢిల్లీ , మార్చి 27 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ పశ్చిమ ఆసియా పరిస్థితిని సమీక్షించేందుకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో రాష్ట్రాల సంసిద్ధత, ప్రతిస్పందన చర్యలు, ముందస్తు ప్రణాళికలను అంచనా వేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రాలు తమ అత్యవసర వ్యూహాలు, సంసిద్ధతకు సంబంధించిన తాజా సమాచారాన్ని ప్రధాని మోడీకి సమర్పించాయి. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్‌సాయి, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్ భగవంత్ మాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సింగ్ సోరెన్. పటేల్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రధాని మోదీతో వర్చువల్ సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా ఎన్నికలు జరిగే రాష్ట్రాల సీఎంలను ఈ భేటీకి ఆహ్వానించలేదు. ఆయా రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులకు క్యాబినెట్ సెక్రటేరియట్ ద్వారా ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంఘర్షణ, భారతదేశంపై దాని ప్రభావం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రులతో వర్చువల్ భేటీలో చర్చించారు. పెరుగుతున్న ప్రపంచ ఉద్రిక్తతల దృష్ట్యా ఇంధన సరఫరా, ద్రవ్యోల్బణం, రవాణా వంటి అంశాలపైనా వారితో చర్చిస్తున్నారు. ఈ పరిస్థితి వల్ల తలెత్తే ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కోవడానికి రాష్ట్రాల సన్నద్ధతను ప్రధాని మోడీ తెలుసుకుంటున్నారు.

# కఠిన సమయాల్లోనే నాయకత్వ పటిమ తెలుస్తుంది

## -ప్రధాని మోదీపై చంద్రబాబు ప్రశంసలు



**అమరావతి,మార్చి 27 (వార్తాప్రభ) :** పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. ఇది ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న బలమైన నిర్ణయమని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ట్వీట్‌ను చంద్రబాబు తన సోషల్ మీడియా ఖాతాలో రీపోస్ట్ చేస్తూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు."కఠినమైన, సవాలుతో కూడిన సమయాల్లోనే నిజమైన నాయకత్వ పటిమ బయటపడుతుంది. నేను ఎప్పుడూ చెప్పే మాట ఇదే. ప్రపంచవ్యాప్తంగా క్లిష్ట పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం స్థిరంగా ముందుకు సాగుతోంది. అలాంటి నాయకుడు మనకు ఉండటం దేశ ప్రజల అదృష్టం. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం అత్యంత బలమైన, ప్రజా కేంద్రకమైన చర్య. ఆంధ్రప్రదేశ్ తరఫున మేం ఈ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. అంతర్జాతీయంగా పెరుగుతున్న ధరల ప్రభావం నుంచి సామాన్యుడిని రక్షించడానికి ఈ నిర్ణయం ఎంతగానో సహాయపడుతుంది. నేడు అనేక దేశాలు తమ పౌరులపై ఇంధన ధరల భారాన్ని మోపుతుంటే, భారతదేశం మాత్రం తన ప్రజలకే ప్రథమ స్థానం ఇస్తూ ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రజల పట్ల ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న తిరుగులేని నిబద్ధతకు ఇదే నిదర్శనం" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

# రాములోరి కల్యాణోత్సవం

## -పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి









**భద్రాచలం,మార్చి 27 (వార్తాప్రభ) :** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. మిథిలా మండపంలో జరిగిన ఈ క్రతువును తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్వామి వారికి సీఎం రేవంత్ రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

# వాణిజ్య సిలిండర్లపై కేంద్రం కీలక నిర్ణయం..



**న్యూఢిల్లీ, మార్చి 27 (వార్తాప్రభ) :** వాణిజ్య, పారిశ్రామిక ఎల్పీజీ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరత నేపథ్యంలో కమర్షియల్ సిలిండర్ల కేటాయింపు కోటాను 50 శాతం నుంచి 70 శాతానికి పెంచుతూ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. దిగుమతులకు అంతరాయం ఏర్పడటంతో పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ పెంపులో భాగంగా ఉక్కు, ఆటోమొబైల్, టెక్స్‌టైల్, రసాయనాలు, ప్లాస్టిక్స్ వంటి కార్మిక ఆధారిత రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇతర పరిశ్రమలకు కూడా ఈ రంగాలు మద్దతుగా నిలుస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఉన్న 50 శాతం కేటాయింపులకు అదనంగా మరో 20 శాతం సరఫరా చేయనున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అయితే, ఈ అదనపు 20 శాతం కోటా పొందాలంటే వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులు తప్పనిసరిగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల వద్ద నమోదు చేసుకోవడంతో పాటు తమ నగరాల్లోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థల వద్ద పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. ప్రత్యేక ఉష్ణప్రయోజనాల కోసం ఎల్పీజీని వాడే పరిశ్రమలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని కూడా ఉత్తర్వుల్లో వివరించారు. సిలిండర్ల పంపిణీ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగాలు చూసుకుంటాయని తెలిపింది. ఇదిలా ఉంటే... హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే మరిన్ని భారతీయ ఎల్పీజీ నౌకలకు అనుమతి ఇచ్చేందుకు ఇరాన్ సానుకూలంగా స్పందించింది. ఈ విషయమై భారత అధికారులు జరిపిన చర్చలు ఫలించడంతో త్వరలో గ్యాస్ సరఫరా సంక్షోభం తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.

# తెలుగు నాటక రంగానికి పూర్వవైభవం తెస్తాం:మంత్రి కందుల దుర్గేష్

● ప్రపంచ రంగస్థల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ● తెలుగు నాటక రంగ వికాసానికి కూటమి ప్రభుత్వ కార్యాచరణ సిద్ధం చేస్తోందన్న మంత్రి దుర్గేష్ ● నాటకం అనేది సమాజానికి అద్దం పట్టే కళ... ఈ కళాకారుల ప్రతిభను గుర్తించి, వారిని ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి,మార్చి 27 (వార్తాప్రభ) :**ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ తెలుగు నాటక రంగ లోకానికి, కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నాటక రంగాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలుగు నాటక రంగానికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తోందని, త్వరలోనే ఇందుకు సంబంధించిన విధివిధానాలను ప్రకటిస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన ప్రతిష్టాత్మక 'కందుకూరి వీరేశలింగం పంతులు' పురస్కారాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందని, ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా ఒక పర్యాయం అర్హులైన కళాకారులకు, రచయితలకు, సాంకేతిక నిపుణులకు అందజేసిందని ఆయన గుర్తుచేశారు. త్వరలోనే మరో దఫా కందుకూరి పురస్కారాలు అందిస్తామని స్పష్టం చేశారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఆ దిశగా కసరత్తు మొదలైందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్వయంగా కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో కళలకు, కళాకారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నాటకం అనేది కేవలం వినోదం మాత్రమే కాదని, అది సామాజిక మార్పుకు ఒక శక్తివంతమైన ఉత్ప్రేరకమని అభివర్ణించారు. భూత, భవిష్యత్, వర్తమానాలకు వారధిగా నిలిచే ఏకైక కళారూపం నాటకమని కొనియాడారు. రంగస్థల నటుడిగా ఇటీవల తాను ప్రదర్శించిన బాలచంద్రుడి, వీరపాండ్య కట్టబొమ్మన ఏకపాత్రాభినయ పాత్రలను మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, నవరసాలను పండించే నాటక కళ పట్ల తనకున్న మక్కువను చాటుకున్నారు. ప్రతిభ గల కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు. సాంప్రదాయ నాటక కళకు ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా నేటి తరానికి నచ్చేలా నాటకాలను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉన్న కళాక్షేత్రాలను, ఆడిటోరియంలను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరించాలని భావిస్తున్నామని, తద్వారా కళాకారులకు మెరుగైన వేదికలు, ప్రేక్షకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


IN THE COURT OF THE VII ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

EP 150/22 OS 983/2012

Between :

Tadepalli Bala Krishna Rao (Died) and LRs wife and Children -----------DHR's

and

**1) Kanduri Uma Maheswarudu (Died)**
**2) His LRs Kanaka Durga (wife)**
**3) Donga Sirisha D/o Uma Maheswarudu**
**4) Jagadamba D/o Late Uma Maheswarudu**
**5) దుర్గస్వాతి D/o Late Uma Maheswarudu, All are Residing at Dr.No.23-6-35, Satyanarayanapram, Vijayawada**
-----------JDR's

పై నెంబరు EP లో 2 to 5 వ JDR లు ఎన్నిమార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక లేరని త్రిప్పిపంపుచున్న కారణముగా వారికి నోటీసు U/o 21 R 64, 66 అందని కారణముగా వారి హాజరు నిమిత్తము EP **10-4-2026** కు వాయిదా అయివున్నది. ఆ రోజున గం.10.30 ని॥లకు పై కోర్టు లో మీరు గాని మీ తరుపున ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కానియెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడును.

(By Order)

**K.RAJENDRA**
Advocate
Krishna lanka,Vijayawada



**విజయవాడ గౌరవ 13వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో**

AS 104 of 2025

Between :

పొట్టి వెంకట నరశింహారావు వగైరా ----అప్పిల్లెంటు

and

Chandara Been Muthaw
W/o Narendra Kumar,
SHAMI SRIMAL HIRANCH
And Flot No 402,
Venkat Residency,
2nd Line, Siddhartha Nagar,
Mogalrajapuram
Vijayawada-10
-------రెస్పాండెంటు

పై నెంబరు అప్పీలు లో రెస్పాండెంటుకు అప్పీలు నోటీసు నిమిత్తం ది.6-4-2026వ తేదీకి వాయిదా వేసినారు. సదరు రెస్పాండెంటుకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు పై కోర్టు లో ఉదయం గం.10.30 ని॥లకు హాజరై తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు

**పి.శేషు మోహన్**
**అప్పిల్లెంటు తరపున అడ్వకేటు**



**మహారాజశ్రీ విజయవాడ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ వారి కోర్ట్ లో**

O.S 30. 971/2022

Between :

తలశిల పాపమ్మ --------వాది

మరియు

చప్పా కృష్ణకిషోర్ --------ప్రతివాది
అడ్రస్: S/O గంగరాజు, డోరు నెం. 9-68-20
దూండీ ఫ్యాక్టరీ స్ట్రీట్, ఫిష్ మార్కెట్ దగ్గర
వన్ టౌన్, కొత్తపేట, విజయవాడ -01

పై నెంబర్ దావాను పైన తెలిపిన వాది సదరు పైన తెలిపిన ప్రతివాదిపై విజయవాడ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ వారి కోర్ట్ లో దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతివాది శ్రీ కోర్టు వారు పంపిన కోర్ట్ సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, వార్తా దినపత్రికలో బహిరంగ ప్రకటన ద్వారా సమన్ల అమలు నిమిత్తం పైన తెలిపిన కోర్ట్ వారు అనుమతి తెలిపి ది. 21-04-2026 తేదిన దావాను వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేది అయిన ది. 21-04-2026తేదిన ఉదయం గం. 10.30 నిముషాలకు పైన తెలిపిన కోర్ట్ లో పైన తెలిపిన సదరు ప్రతివాది స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కాని హాజరయ్యి వారికి గల ఆక్షేపణలు తెలియచేసుకోవలెను లేనియెడల ప్రతివాది పరోక్షంలో తీర్మానించబడును అని తెలియచేయటమైనది.

ఇట్లు : **సబ్బినేని నవకిషోర్,** అడ్వకేట్
GF-1, D. No. 14-482, మహాదేవపురం కాలనీ, కానూరు
విజయవాడ 07. **సెల్ : 9440260781**

విజయవాడ,
తేది. 28.03.2026


## వాడవాడలా సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు




- లోపలి పేజీలలో


# పీఎం సూర్యఘర్ కనెక్షన్లను వేగవంతం చేయాలి

● అంబేడ్కర్ జయంతికి ప్రతీ నియోజకవర్గంలో 2 వేల కనెక్షన్లు ● వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి పెండింగ్ వ్యవసాయ కనెక్షన్లు మంజూరు ● ఇంధన ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి,మార్చి 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో విద్యుత్ శాఖ పరిధిలో అమలు అవుతున్న పనులను వేగవంతం చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి డిస్కంల సీఎండీలు, ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్, పీఎం కుసుమ్ పథకాల పురోగతిని సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచితంగా అందిస్తున్న పీఎం సూర్యఘర్ సోలార్ కనెక్షన్లపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి, బాబు జగజ్జీవన్ రామ్ జయంతి నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వరకు ప్రతి నియోజకవర్గంలో కనీసం 2 వేల కనెక్షన్లు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులో లక్ష్య సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం, పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లన్నింటినీ వచ్చే సీజన్‌కు ముందే మంజూరు చేయాలని సూచించింది. రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రజలపై అదనపు భారం లేకుండా విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వం భరిస్తుందని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది సమన్వయంతో పనిచేసి పథకాల అమలులో వేగం పెంచాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.


**గ్రామ పంచాయితీ కార్యాలయం, గూడూరు పంచాయితీ**

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం.నిల్/2026** **తేది. 27-03-2026**

కృష్ణాజిల్లా,గూడూరు మండలం, గూడూరు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.30-03-2026 వ తేది మధ్యాహ్నం 2.30 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3.00 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. సదరు టెండరు తిరస్కరించడానికి వాయిదా వేయడానికి పంచాయతీ కార్యదర్శికి పూర్తి అధికారం కలదు. టెండర్ దారుల ప్రావీణ్యత మరియు పని తీరును బట్టి టెండర్ ఆమోదించుట జరుగుతుంది.

| వ.నెం | వివరములు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య సిబ్బంది పనిచేయుటకు ఐదుగురు వ్యక్తులు సేవలు (5) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.5000/- లేదా హామీ పత్రం |
| 2) | ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.5000/- లేదా హామీ పత్రం |
| 3) | రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ ఇద్దరు వ్యక్తులు సేవలు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.5000/- లేదా హామీ పత్రం |
| 4) | ఎలక్ట్రీషియన్ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.5000/- లేదా హామీ పత్రం |
| 5) | స్విచ్ బోర్డ్ ఆపరేటర్ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.5000/- లేదా హామీ పత్రం |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీ బి.శివరామకృష్ణ
కార్యదర్శి
గ్రామ పంచాయితీ - గూడూరు

## అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం



**తిరువూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల కళ్యాణం వేద పండితులు భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలతో సీతారామచంద్ర మూర్తుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు వేద పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు కళ్యాణ వేడుకల్లో భక్తులు భారీగా పాల్గొన్నారు

## మెగా ఉచిత వైద్య శిబిరం



**తిరువూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలోని రాజుపేట మాలపల్లి CSI చర్చి దగ్గర ఉచిత మెగా వైద్య రక్తదాన శిబిరం..జనసేన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మరియు రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జనసేన నేత పెరుమాళ్ళ మనోజ్ నవ్య దంపతులు..విజయవాడకు చెందిన ప్రముఖ హాస్పిటల్ పెద్దేశ్వర్ రావు హెల్త్ కేర్ సెంటర్ వారిచే ఉచిత వైద్య సేవలు.. కార్డియాలజీ నిపుణులు డా.ఆకాష్ పల్లెం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు కొనసాగుతుంది.. గుండె సంబంధించిన వ్యాధులకు కంటి పరీక్షలు స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ హజ్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ హుస్సేన్ యంద్రాతి కిరణ్ తుళ్ళూరు అనిల్ పరిసే సీతారామలింగేశ్వరరావు (రామా) సోమవరపు శ్రీనివాసరావు షేక్ హుస్సేన్ జనసేన నాయకులు ఉయ్యూరు జయప్రకాష్ లింగినేని సుధాకర్ (అడ్వకేట్) పసుపులేటి రవీంద్ర రామిశెట్టి జగన్ రామ్ చరణ్ ఫాన్స్ పట్టణ అధ్యక్షుడు చిలక వినోద్ బత్తుల వెంకటేశ్వరరావు( వెంకటాచల స్వామివారి ఆలయ కమిటీ డైరెక్టర్) ఉయ్యూరు మీనా కుమారి (శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ డైరెక్టర్)బెంజిమెన్ రాజు రఘు బంటి నవ్య వెల్ ఫిట్ సత్యనారాయణ భాను ప్రేమ్ తోట నాగయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సీతారాముల కళ్యాణం



**తిరువూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం ఎరుకోపాడు గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల కళ్యాణం వేద పండితులు భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలతో సీతారామచంద్ర మూర్తుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించార సీతారాముల కళ్యాణ వేడుకల్లో జయ కృష్ణ డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు గారు దంపతులు రవి కంటి హాస్పిటల్ డాక్టర్ రవికుమార్ దంపతులువ పాల్గొన్నారు వారికి తీర్థ ప్రసాదాలు అందించారు కళ్యాణ వేడుకల్లో భక్తులు భారీగా పాల్గొన్నారు

## రామాలయంలో అన్నదానం నిమిత్తం ముదునూరి విరాళం



**ప్రత్తిపాడు,మార్చి 27 (వార్తాప్రభ) :** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ధర్మవరం గ్రామంలో గల బొల్లు వారి రామాలయం వద్ద శ్రీ సీతారాముల వారి కళ్యాణంలోని పాల్గొని రాముల వారిని దర్శించుకుని అన్నదానం నిమిత్తం రూ.5000లు విరాళం అందజేసారు. ముదునూరి సీతారామరాజు ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు,కోలా తాతబాబు జువ్వల దొరబాబు,దాడి పుత్తయ్య ఆలయ కమిటీ సభ్యులు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడు ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గరికిపాటి శివకుమార్



**హనుమాన్ జంక్షన్,మార్చి 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయం, సహకార శాఖ, మార్కెటింగ్, పశు సంవర్ధకశాఖ, డెయిరీ డెవలప్మెంట్, మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన సందర్భంగా విజయవాడ క్యాంపు కార్యాలయంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉ గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు గరికిపాటి శివ శంకర్, రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడుసుంకర సాంబశివ రాయల్.

# సముద్ర తాబేళ్ల సంరక్షణ మనందరి బాధ్యత

### - ఫారెస్టు రేంజర్ ఎస్.ఎస్.ఆర్ వరప్రసాద్





**కాకినాడ/తాళ్ళరేవు,మార్చి 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ,ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో శుక్రవారం తాళ్ళరేవు మండలం హోఫ్ ఐలాండ్ నందు ఆలివ్ రెడ్లీ సముద్ర తాబేళ్ల పిల్లల విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బధిర పాఠశాల, కాకినాడ విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫారెస్టు రేంజర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ మాట్లాడుతూ సముద్ర తాబేళ్లు ప్రకృతి సమతుల్యతకు అత్యంత ముఖ్యమైన భాగం.వీటి సంరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర అపూర్వమైనది. మనం తీసుకునే చిన్నచిన్న చర్యలే ఈ విలువైన జీవజాల భవిష్యత్తును రక్షించగలవు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్, కాకినాడ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ బధిర విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం ద్వారా ఈ కార్యక్రమానికి మరింత గొప్పతనం వచ్చింది.వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు కూడా ప్రకృతి ప్రేమను, జీవ వైవిధ్యంపై అవగాహనను అనుభవాత్మకంగా అందించడం ద్వారా సమాన అవకాశాల సందేశం స్పష్టంగా ప్రతిఫలించింది అని పేర్కొన్నారు.యూనియన్ బ్యాంకు బానుగుడి శాఖ మేనేజర్ సుభద్ర మాట్లాడుతూ, ప్రకృతి సంరక్షణలో సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలి.బ్యాంకు తరుపున ఇలాంటి పర్యావరణ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మా మద్దతు కొనసాగుతుంది అని తెలిపారు. కాజులూరు మండలం విద్యాశాఖాధికారి డి. డేవిడ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, సంరక్షణ బాధ్యతలను పెంపొందించడం ఎంతో అవసరం.ఇలాంటి కార్యక్రమాలు వారికి జీవవైవిధ్యంపై లోతైన అవగాహనను కలిగిస్తాయని అన్నారు. ఫారెస్టు బీట్ ఆఫీసర్ కె. ధనుంజయ రావు ఆలివ్ రెడ్లీ తాబేళ్ల ప్రత్యేకతను, వాటి జీవన చక్రాన్ని,సంరక్షణ అవసరాన్ని వివరిస్తూ పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బధిర పాఠశాల విద్యార్థులు, యూనియన్ బ్యాంకు సిబ్బంది కలిపి మొత్తం 64 మంది పాల్గొన్నారు. సెక్షన్ ఆఫీసర్ ఎస్ వీరభద్రరావు, ఉపాధ్యాయులు జి.వి.వి. సత్యనారాయణ,ఎ.వి. సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి పరిరక్షణలో ప్రతి చిన్న అడుగు, భవిష్యత్తు తరాలకు ఒక అమూల్యమైన కానుక అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## కవి గద్వాల సోమన్న "చిరునవ్వు" పుస్తకావిష్కరణ



**గిద్దలూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కార గ్రహీత, బాలబంధు గద్వాల సోమన్న విరచిత 93వ పుస్తకం "చిరునవ్వు" పుస్తకావిష్కరణ గిద్దలూరు,ప్రకాశం జిల్లాలో ఘనంగా జరిగింది.సెయింట్ పాల్స్ విద్యా సంస్థల అధినేత గోన ఆశీర్వాదం,వారి సతీమణి డి. వైలెటమ్మ, ఇంజనీర్ డా. పి. మనోజ్ కుమార్, ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ యం. ఎల్. హరిప్రసాద్, రెవ. టి. జాన్ తిమోతి, సెయింట్ పాల్స్ విద్యా సంస్థల కరెస్పాండంట్స్ గోన సుధాకర్,శ్రీకాంత్,రంజిత్, భాషాపాధ్యాయురాలు గోన గ్రేస్ రత్నప్రభ మున్నగు వారల చేతుల మీదగా ఆవిష్కరించడం విశేషం. అనంతరం ఈ పుస్తకమును గుండ్లూరు సుబ్రమణ్యం గారికి అంకిత మిచ్చారు. పిదప బహు గ్రంథకర్త గద్వాల సోమన్నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీచర్ జి.సునీత, డా.పి.దయాన రంజిత, యస్. రిబ్కా మరియు ఆ విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన ఖుర్షీద్ బేగం



**పెడన,మార్చి 27 (వార్తాప్రభ) :** పెడన పట్టణ15 వ వార్డతెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీమతి కుర్షిద్ బేగం మచిలీపట్నంలో జరిగినఇఫ్తార్ విందులో పాల్గొని మచిలీపట్నం నుండి పెడనకు బైక్ పై తిరిగి వస్తుండగా హర్ష కాలేజ్ సమీపంలో యాక్సిడెంట్ జరిగింది. సంఘటన స్థలం లో స్పాట్లో భర్త అనిల్ చనిపోవటం ఖుర్షీద్ బేగం,వారి బాబుకు తలకు తీవ్రమైన గాయాలు అవటం వెంటనే బందరు గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ వారి ఆరోగ్యపరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసంవిజయవాడ లిబర్టీ హాస్పటల్ కు తరలించారు. వారి చిన్నబాబుకు ఆరోగ్యం కుదుటపడగా,ఖుర్షీద్ బేగంకు మాత్రం బ్రెయిన్ డెడ్ అయిందని రెండు రోజుల క్రితం లిబర్టీ హాస్పటల్ డాక్టర్ రవి ప్రసాద్ గారు తెలియజేసారు.వెంటనే విజయవాడ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. పరిస్థితి పూర్తిగా విషమించడంతో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకుస్వర్గస్తులైనారు. వారిద్దరి ఆత్మల కు శాంతి చేకూర్చాలని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పెడనపట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామ లయ్య పూలబాబు వాహబ్ ఖాన్ బెజవాడ నాగరాజు సంతాపం తెలిపారు.

# ఇంటి పన్నుల వసూళ్లకు విసన్నపేట గ్రామ పంచాయితీ వినూత్న ప్రచారం




**విస్సన్నపేట,మార్చి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఇంటి పన్నులు వసూళ్లకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మైకు ద్వారా వినూత్న ప్రచారం చేయనున్నట్లు విశ్వాసినీయవర్గాల సమాచారం అందుతుంది. నూటికి నూరు శాతం ఇంటి పన్నులు మరియు త్రాగునీటి కుళాయిల పన్ను వసూళ్లు చేసే లక్ష్యంగా సుదీర్ఘ కాలంగా బకాయి ఉన్న గృహాల యజమానుల పేర్లు ఇంటి పన్ను భార్య పేరు ఉంటే భర్త పేరుతో పాటు డోర్ నెంబర్ తో సహా ఎన్ని సంవత్సరాల నుండి బకాయి ఉన్నది రూపాయి పైసలు తో కూడిన సొమ్ము మైక్ లో ప్రకటిస్తూ వార్డుల వారీగా వారి ఇంటి ముందుకు వెళ్లి మైక్ కాన్వాసింగ్ చేయనున్నట్లు సమాచారం తెలిసింది. గతంలో ఎల్ ఎం బి రుణాలు అప్పు తీసుకొని సకాలంలో చెల్లించని వారి ఆస్తులను తలుపు చెక్కలు ఎద్దుల బండి చక్రాలు చాటలు రోళ్ళు రోకళ్ళు చివరకు పాడి గేదలు తాత్కాలిక స్వాధీనం రూపంలో జప్తు చేసే ప్రక్రియ ఉండేది. సంబంధిత రుణబకాయిదారులు ఆగమేఘాల మీద రాజీమార్గంలో వాయిదాలు చెల్లించి తమ వస్తువులు తెచ్చుకునే వారని సర్వత్రా వినిపిస్తుంది. ఏపీ పంచాయతీ రాజ్ కమిషనర్ జిల్లా కలెక్టర్ మరియు డీజీపీఓ ల ఆదేశాల ప్రకారం మార్చి 31వ తేదీ నాటికి ఎస్ టి సి కేసులు నమోదు చేసి చార్జిషీట్లు బెంచ్ కోర్టు దాఖలు చేసే లక్ష్యంగా ప్రైవేటు ట్యాబ్ లను డమ్మీ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. పన్నులు మరియు వేలం బకాయిదారులకు తక్షణం డిస్ట్రాయిడ్ వారెంట్లు జారీ చేసేందుకు శ్రీకారం చుట్టారని సమాచారం అందుతుంది. డమ్మీ చేసిన కనెక్షన్ పూర్తి బకాయి పన్ను చెల్లించిన రీ కనెక్షన్ చార్జీలు మినిమం 1000 రూపాయలు చెల్లించిన తర్వాతనే తిరిగి కనెక్షన్ ఇచ్చే అవకాశం ఉంటుందని ఇన్ని ఇబ్బందులు అవసరమా అనే ఆలోచనతో వెనువెంటనే గ్రామపంచాయతీ సంబంధిత పనులు చెల్లించేందుకు నేరుగా సచివాలయాలకు వెళ్లి స్వర్ణ పంచాయితీ ఖాతాకు గూగుల్ పే ఫోన్ పే ద్వారా కట్టేందుకు సిద్ధమవుతున్నట్లు పలువురు అనుకుంటున్నారు.

# విజయవాడ పార్లమెంట్ ఇక మహిళలకే ?




**విస్సన్నపేట,మార్చి 27 (వార్తాప్రభ) :** ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన జరగనుండటంతో విజయవాడ పార్లమెంటు మహిళా రిజర్వేషన్ గా మారే పరిస్థితులు గణనీయంగా కనపడుతున్నాయని రాజకీయ మేధావులు సోషల్ మీడియా వేదికగా అనుకుంటున్నారు. 20 19 లెక్కల ప్రకారం విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం లో మొత్తం ఓటర్లు 13 62 762 మంది ఉండగా వారిలో మహిళా ఓటర్లు 6 87 3 72 మంది కాగా పురుష ఓటర్లు ఆరు 675 2 83 మంది గా గణాంకాలు చెబుతున్నాయి. 20 19 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో విజయవాడ లోకసభ స్థానంలో మహిళా ఓటర్లు పురుష ఓటర్ల కన్నా ఎక్కువగా ఉండటం 2024 ఎన్నికల నాటికి చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఒక నివేదికలో వెల్లడించడం జరిగింది. నూటికి నూరు శాతం విజయవాడ పార్లమెంట్ 20 29 ఎన్నికలలో మహిళా రిజర్వేషన్ గా మారే పరిస్థితి ఉండటంతో ఇప్పటివరకు విజయవాడ పార్లమెంట్ నాడు కాంగ్రెస్ పార్టీ తర్వాత తెలుగుదేశం పార్టీ ఇప్పటివరకు కైవాసం చేసుకుంటూ వస్తుంది. వైసీపీ పార్టీకి అందని ద్రాక్ష వలే ఇప్పటివరకు ఉన్న విజయవాడ పార్లమెంట్ మహిళా రిజర్వేషన్లు తోనైనా తమ కలల సహకారం ఉంటుందేమో వేసి చూడవలసిందే.

# కృష్ణవరంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

### -బొదిరెడ్ల సుబ్బారావు దంపతులచే కళ్యాణ మహోత్సవం



**కిర్లంపూడి,మార్చి 27 (వార్తాప్రభ) :** చూడముచ్చటైన సీతారాముల కల్యాణ వేళ శ్రీరామ నవమి సందర్భంగా కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామమంతా కోలాహలంగా భక్తి పారవశ్యంలో మునిగి తేలింది.కృష్ణవరం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి.గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో బొదిరెడ్ల సుబ్బారావు,ఉమా మహేశ్వరి దంపతులచే సీతారాముల కళ్యాణం అర్చక స్వాములు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించి ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా బొదిరెడ్ల సుబ్బారావు మాట్లాడుతూ సీతారాములోరి కృపా కటాక్షాలతో గ్రామమంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## కోమాళ్ళపూడి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకుడు గరికపాటి శివ...



**కృత్తివెన్ను,మార్చి 27 (వార్తాప్రభ) :** శ్రీ రామ నవమి సందర్భంగా కోమాళ్ళపూడి రామాలయం లో జరిగిన శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో జనసేన నాయకుడు గరికపాటి శివ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోమాళ్ళపూడి సర్పంచ్ ప్రత్తిపాటి రామాంజనేయులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మారుబోయిన సుబ్బారావు జనసేన ఉపాధ్యక్షులు పాశం నాగ మల్లేశ్వర రావు జనసేన ప్రధాన కార్యదర్శి వివియన్ నరేష్ కొప్పినేటి పట్టపు శ్రీను యడ్లపల్లి రుకేష్ చిటికినేని రవితేజ భూపతి కోమాళ్ళపూడి నీటి సంఘం ఉపాధ్యక్షులు వలవల రామాంజనేయులు రాయపురెడ్డి ప్రసాద్ కొప్పినేటి శివమణి వలవల వెంకటరత్నం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

**వైభవంగా శ్రీరాముని కళ్యాణం..** కృత్తివెన్ను మండలం చిన గొల్లపాలెం గ్రామంలో సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. యాళ్ల వీరాస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఎన్నో ఏళ్ల నుండి భక్తులు ఈ దేవాలయానికి రావడం ఆనవాయితీ.ఇతర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు హాజరయినారని కమిటీ సభ్యులు వెల్లడించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో యాళ్ళ సోమశేఖర్, కొప్పినీడి సూర్య ప్రకాష్, పులపర్తి ఉదయ్ కృష్ణ, బాబ్జీ యాళ్ల రాజబాబు, పూర్ణచంద్రరావు పెదబాబు, అబ్బులు నగేష్ మోహన్ మోహన్ దాసు సీతారామస్వామి, కిరణ్,నాని, కరీం శెట్టి తాతాజీ చిన్నారి కొప్పినీడి రవి కిరణ్ ,తాతాజీ నాయక్ బోనం నాని తెలగం శెట్టి శ్రీరాములు మరియు అధిక సంఖ్య లో మహిళా భక్తులు హాజరయి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించరు

# విస్సన్నపేట నియోజకవర్గం వైసీపీ మాండేట్ ఆయనకే ?



**విస్సన్నపేట,మార్చి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో 25 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర మండలంలో ఓసి సెగ్మెంట్ లో ఎస్సీ మరియు ఎస్టి అభ్యర్థులు నిలిపి గెలిపించిన హిస్టరీ వన్ అండ్ ఓన్లీ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డిదే అన్న విషయం రాజకీయం తెలిసిన పరిసర మండలాల వారందరికీ తెలిసిందే. అసెంబ్లీల పునర్విభజన జరిగితే విస్సన్నపేట నియోజకవర్గంగా పరిణితి చెందుతుందని రాజకీయ మేధావుల గణాంకాలు చెపుతున్నాయి. అదే జరిగితే ప్రస్తుతం ఉన్న ఏలూరు జిల్లా చాట్రాయి మండలం మైలవరం నియోజకవర్గంలోని రెడ్డిగూడెం మండల పరిసర ప్రాంత గ్రామాలలో కూడా ఆత్మీయులు అభిమానులు ఉన్న ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అపర రాజకీయ దురంధరుడు మద్ది రెడ్డి సూర్య నారాయణరెడ్డి విస్సన్నపేట ఓసి రిజర్వేషన్ అసెంబ్లీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉంటుందని పుకార్లు షికారులు చేస్తున్నాయి. నిరంతరం రైతులకు ట్యాంకర్లకు నీరు అందించే లక్ష్యంగా అందుబాటులో పైప్ కనెక్షన్ ఇంటి వద్ద ఉంటుందని పంట పొలాలకు రైతులు మామిడి తోటలకు మందులు కొట్టే సమయంలో వారి వారి నీటి ట్యాంకర్లకు నీరు మద్ది రెడ్డి ఇంటి వద్ద నుండే తీసుకువెళ్తారని అదేవిధంగా మండలంలో పలు గ్రామాలకు నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ట్యాంకర్లను ఉదారంగా అందించారని పలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలతో పాటు రహదారులు ఏర్పాటు హై స్కూల్ కు ప్లేగ్రౌండ్ ఏర్పాటు, ఆపదలో ఉన్న వారికి అపాన హస్తం అందించడం నిరంతరం జరుగుతోందని పలు అన్నదాన కార్యక్రమాలకు తమ వంతు వితరణ ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అభిమానులు తెలియజేస్తున్నారు. సర్వ సాధారణంగా శ్రీ సీతారాముల కళ్యాణ సంబరాలు పూర్తి అయిన తరువాత హిందువులు వారి వారి కుటుంబాలలో శుభకార్యాలు చేసుకోవడం ఆనవాయితీగా సిద్ధాంతపరంగా వస్తోంది. శుక్రవారం జరిగిన సీతారాముల కల్యాణ కార్యక్రమాల అనంతరం ఈ వార్త బయటకు పొక్కటం సోషల్ మీడియాలో హల్చల్ చేయడం వైసీపీ శ్రేణులు అదనంగా పండగ చేసుకుంటున్నాయి. మండలంలో గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్,ఎంపీటీసీ ఎంపీపీ మరియు జెడ్పిటిసి పదవి ఏదైనా ఎవరిని నియమించాలన్న తుది నిర్ణయం తీసుకునే ముందు ఆ గ్రామంలో ఆ ప్రాంతంలో సామాజిక రాజకీయ అంచనాల గణాంకాలను లెక్క కట్టి సమకాలీన రాజకీయ ఆర్థిక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకొని గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వడం ఆయన రాజకీయ చాణిక్యతకు నిలువెత్తు దర్పణం అని అందరూ అనుకుంటూ ఉంటారు. ఇటీవల విసన్నపేట ఎంపీపీ పిల్లి మెరిసి వనజాక్షి రాజేష్ రాజీనామా చేయటంతో నూతన అధ్యక్షుని ఎన్నికకు సంబంధించి ఏదో జరుగుతుందని కొందరు అనుకున్న అటువైపు ఉన్నది విలువలకు విశ్వసనీయతకు మారుపేరైన నాయకత్వ పటిమ కలిగిన నాయకుడైన మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి అలియాస్ సూరి రెడ్డి కావటం ఆయన సారధ్యంలో క్రమశిక్షణకు మారుపేరుగా ఎన్నికలు జరుగుతాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగవని ఆయన గురించి తెలిసిన వాళ్ళు నోటిఫికేషన్ జారీ అయిన నాటి నుండి నలుగురు కలిసిన చోట ఎంపీపీ ఎన్నికల గురించి మాట్లాడుకునే సమయంలో పీస్ ఫుల్ గా జరుగుతాయని చెప్పుతూనే ఉన్నారు. మరికొందరైతే ఏదో జరుగుతోందని ఊహాగానాలు లేవనెత్తిన ఆనాడు గుర్తింపు పొందిన విలేకర్ల కెమెరాల సాక్షిగా సబ్ కలెక్టర్ ఇలకియా ప్రత్యక్ష పర్యవేక్షణలో రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ మాధురి ఆధ్వర్యంలో విప్ ఓలేటి దుర్గారావు ప్రకటన అనంతరం అందరూ ఎంపీటీసీలు వైసీపీ కావటంతో పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారం గద్దల మల్లయ్య ఎంపీపీ అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే మెజారిటీ సభ్యులు అంగీకరించటం నిమిషాలలో జరిగిపోవటం సూరి రెడ్డి దిద్దించిన రాజకీయ వానమాలే అని పార్టీ అధినేత చెప్పిన ప్రకారం క్రమశిక్షణతో పనులు చేసుకుపోయే లీడర్లు ఎన్నికైన ఎంపీటీసీలు వైసిపి పార్టీకి మంచి పేరు తెచ్చారని పలుచోట్ల వినిపిస్తుంది. అదే రీతిలో విస్సన్నపేట నియోజకవర్గం ఏర్పడితే విస్సన్నపేటకు పక్క మండలాలు ఏవి జత అయిన ఫైనల్ కాండేట్ వైసిపి అభ్యర్థి గెలుపు గుర్రం మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి మాత్రమేనని ఆ పార్టీ కేడర్ తమ కలల సహకారం చేసుకునేందుకు ఇప్పటినుండే రహస్యంగా చాప కింద నీరులా పథక రచన చేస్తున్నట్లు ఆయా పార్టీ నాయకుల కదలికలను బట్టి పలువురు అనుకుంటున్నారు.



తులసి నగర్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం దగ్గర శ్రీరాముని కళ్యాణ మహోత్సవం లో అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి, కళ్యాణ దాతలుగా చాలామంది ముందుకు చేశారు, అలాగే ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మాజీ ధర్మకర్త ముచెర్ల ఆంజనేయులు యాదవ్ దంపతులు తదితరులు కళ్యాణంలో కూర్చోవడం జరిగింది
-వార్తా ప్రభ, హైదరాబాద్

# ధర్మానికి ప్రతీకగా, సత్యానికి నిదర్శనంగా శ్రీరాముని అవతారం

**-మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్**



**శేరిలింగంపల్లి,మార్చి 27 (వార్తాప్రభ):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్,రాజా రాజేశ్వరి నగర్,గోల్డెన్ తులిప్, రాఘవేంద్ర నగర్,డైమండ్ హిల్స్ కాలనీలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు.ప్రతి మండపంలో భక్తులతో కలిసి పూజలు నిర్వహించిన ఆయన అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ,ధర్మానికి ప్రతీకగా,సత్యానికి నిదర్శనంగా నిలిచిన శ్రీరాముడి అవతార దినమే శ్రీరామనవమి అని పేర్కొన్నారు. రామరాజ్యం అంటే ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించడం అని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం.



**కూకట్‌పల్లి, మార్చి 27(వార్తాప్రభ):** జగదానంద కారకుడైన సీతారాముల కళ్యాణ మహోత్సవం హనుమాన్ నగర్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.శుక్రవారం ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వధువు తరఫున లోహిత్, జ్యోతి, వరుడు తరఫున రోషన్, ప్రవలిక పాల్గొని సీతారాముల కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం 4:30 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.అనంతరం ఉదయం 9:30 గంటలకు అమ్మాయి,అబ్బాయి తరఫున ఎదురుకోలు కార్యక్రమం నిర్వహించి, తర్వాత కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి వీరేష్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన శ్రీరాముల వారి శోభాయాత్ర సన్నాయి, డోలు వాయిద్యాల నడుమ కాలనీ అంతా ఘనంగా సాగింది. శ్రీరామ నామస్మరణతో హనుమాన్ నగర్ మార్మోగింది.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# న్యాయం ధర్మం నీతి నిజాయితీ 4స్థంబాలు!!




లోకానికి వెలుగును పంచే సూర్యచంద్రులు వీరు,
మనిషిని మనిషిగా నిలబెట్టే ప్రాణవాయువు వీరు.
అన్యాయపు చీకటిని చీల్చే పదునైన ఖడ్గం న్యాయం,
సత్యం వైపు నిలబడి పోరాడే ధైర్యమే ఆ జయం!!
కష్టాల్లో ఉన్నా పక్కకు తప్పుకోని బాట ధర్మం,
విశ్వం మొత్తం నిలిచి ఉన్నది దీనిపైనే అది సత్యం.
కంటికి కనబడని దైవ స్వరూపం మన నీతి,
జీవిత సాగరంలో మునిగిపోనివ్వని గొప్ప నావ ఇది!!
మాట తప్పని మడమ తిప్పని గుణమే నిజాయితీ,
కల్మషం లేని మనసుకి అది ఒక అందమైన కీర్తి.
అధికారం ఉన్నా అహంకారం లేనిదే అసలైన న్యాయం,
స్వార్థం వీడి లోక క్షేమం కోరడమే అసలైన ధర్మం!!
కట్టుబాట్లు దాటకుండా బ్రతకడమే ఉత్తమ నీతి,
నిజం పలికే గొంతుకలోనే వెలుగుతుంది నిజాయితీ.
ఆస్తులు అంతస్తులు రావచ్చు మళ్ళీ పోవచ్చు,
కానీ ఈ నాలుగు ఉంటేనే మనిషికి గౌరవం దక్కుతుంది!!
లోకం మెచ్చిన వాడు కాకపోయినా పర్వాలేదు,
నీ మనస్సాక్షి మెచ్చేలా బ్రతికితే చాలు అది గొప్ప.
న్యాయం కోసం నిలబడు, ధర్మాన్ని గుండెల్లో దాచుకో,
నీతిని తోడు చేసుకో, నిజాయితీని నీ ఊపిరిగా మార్చుకో!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# రామగుండం ఇక ఆధ్యాత్మిక నగరం!!

● సుందరీకరణే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం ● కోల్ బెల్టులో ఆలయాలకు కొత్త శోభ ● రూ. 2 కోట్లతో కోదండ రామాలయ కళ్యాణ మండపం ● మున్సిపల్ కార్యాలయం వద్ద వినాయక విగ్రహం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆధ్యాత్మికతతో కూడిన నగర సుందరీకరణే ధ్యేయంగా పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం శ్రీ రామ నవమి సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం తిలకించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ....... భక్తుల సౌకర్యార్థం కోదండ రామాలయం ఆవరణలో రూ. 2 కోట్ల నిధులతో అత్యాధునిక కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామని, ఇది అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడుతుందని హామీ ఇచ్చారు. రామగుండం నియోజకవర్గాన్ని ఒక ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగానే కోట్లాది రూపాయలతో నగర సుందరీకరణ పనులు చేపడుతున్నామని వివరించారు. హనుమాన్ జంక్షన్ బి. పవర్ హౌస్ వద్ద ఆంజనేయ స్వామి భారీ విగ్రహం ఏర్పాటుతో పాటు, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని ప్రకటించారు. అలాగే సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో ఇప్పటికే సకల సదుపాయాలు కల్పించామని, భవిష్యత్తులో కోల్ బెల్టు ప్రాంతంలోని ఆలయాలకు సరికొత్త రూపురేఖలు తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ఆధ్యాత్మిక కేంద్రాలను అభివృద్ధి చేస్తూ నగరాన్ని పర్యాటక పరంగా కూడా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకలో సింగరేణి జీఎం లలిత్ కుమార్ దంపతులు, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్, మేయర్ మహంకాళి స్వామితో పాటు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో కమనీయం!!

● సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవం ● అభిజిత్ లగ్నాన జగదభిరాముడి పెళ్లి వేడుక ● రామమయం.. భక్తిమయం... శోభాయమానం ● వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా సాగిన కళ్యాణ తంతు ● ఆచార్యుల పర్యవేక్షణలో కనులపండువగా సాగిన క్రతువు ● లోక కళ్యాణం కోసం వేలాదిగా తరలివచ్చిన భక్తజనం ● భక్తి పారవశ్యంలో మునిగితేలిన భక్త కోటి.. తీరిన మొక్కులు





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని పట్టణంలోని చారిత్రాత్మక కోదండ రామాలయం వేదికగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కనుల పండువగా, అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ మేరకు ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లగా, పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన కళ్యాణ మంటపంలో సీతమ్మవారు, రామయ్య తండ్రి పెళ్లి పీటలపై కొలువుదీరారు. వేద పండితుల వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల హోరు మధ్య, అత్యంత పవిత్రమైన అభిజిత్ లగ్నాన సీతారాముల కళ్యాణ తంతు శాస్త్రోక్తంగా సాగింది. ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించేందుకు నగరంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాదిగా భక్త జనం తరలిరావడంతో ఆలయ పరిసరాలు 'జై శ్రీరామ్' స్మరణతో మారుమోగిపోయాయి. లోక కళ్యాణార్థం సాగిన ఈ అద్భుత వేడుకలో గోవర్ధనగిరి మధుసూదనాచార్యులు, శశిధర ఆచార్యులు, గిరిధరాచార్యుల పర్యవేక్షణలో జరిగిన క్రతువు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. కళ్యాణ ఘట్టం ముగిసిన అనంతరం భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయగా, తీర్థప్రసాదాల పంపిణీతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. సుమధురమైన కీర్తనలు, పండితుల ప్రవచనాలతో సాగిన ఈ కార్యక్రమం భక్తుల హృదయాల్లో భక్తి పారవశ్యాన్ని నింపింది. చివరగా స్వామివారి దివ్య దర్శనం చేసుకున్న ప్రజానీకం పునీతులయ్యామనే తృప్తితో ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతూ తిరుగు ప్రయాణమయ్యారు. ఈ కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లుతూ అత్యంత వైభవంగా ముగిసింది.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవములో రాగం అనిరుధ్,జాగృతి యాదవ్ దంపతులు





**శేరిలింగంపల్లి,మార్చి 27 (వార్తాప్రభ):** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్‌లో బ్రహ్మశ్రీ కన్నేపల్లి శ్రీరామచంద్ర మూర్తి అయ్యవారి స్వయం పర్యవేక్షణలో వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం జాగృతి యాదవ్ దంపతులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పూజా ద్రవ్యాలను శ్రీ సీతారాములకు సమర్పించారు.అనంతరం సురభి కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం,రాజీవ్ గృహకల్పలోని శ్రీ షిర్డీ సాయినాథ,మార్కండేయ స్వామి, సంతాన నాగదేవత అమ్మవారి ఆలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం,ఆదర్శ్ నగర్‌లో మాజీ కౌన్సిలర్ సోందాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాగం అనిరుధ్ యాదవ్ మాట్లాడుతూ రాములవారి కళ్యాణాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారని తెలిపారు. వేదమంత్రాల నడుమ,సంప్రదాయ సంగీతంతో కళ్యాణక్రతువు అంగరంగ వైభవంగా కొనసాగిందని పేర్కొన్నారు.దేవాలయ ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసి భక్తిశ్రద్ధలకు నిదర్శనంగా నిలిచాయని,ఇది భక్తులందరికీ దైవిక అనుభూతిని కలిగించిందన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు,మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఆదర్శం శ్రీరాముని చరితం.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,మార్చి 27 (వార్తాప్రభ):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధిలోని సాయి ఐశ్వర్య కాలనీ, ఎన్టీఆర్ నగర్, నవోదయ కాలనీ,మంజీర డైమండ్ హిట్స్, నల్లగండ్ల హుడా కాలనీ, నేతాజీ నగర్,అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సరోవర్ ప్రాంతాల్లో సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ,కాలనీ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని,దుష్ట శిక్షణ--శిష్ట రక్షణ కోసం అవతరించిన మహావిష్ణువు అవతారమే శ్రీరాముడు అని తెలిపారు. రాముడు చూపించిన ధర్మమార్గం కుటుంబం, సమాజం,దేశం పట్ల బాధ్యతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు.ప్రజలందరూ శ్రీరాముడి ఆశీస్సులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.వేడుకల్లో మహిళలు,చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయాలు విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించబడి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భజనలు, హారతులతో భక్తి ఉత్సాహం వెల్లివిరిసింది.అనంతరం నిర్వహించిన



అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్

# విహెచ్ఆర్ సేవా యజ్ఞం!!

**శ్రీరామ నవమి వేళ భక్తుల సేవలో ముస్లిం**
**గంగా-జమున తహజీబ్ చాటిన ముస్లిం సోదరులు**
**పలు ఆలయాల వద్ద అన్నప్రసాదం, ఉచిత మజ్జిగ వితరణ**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గంలోని భక్తుల దాహార్తిని తీర్చేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ, చలివేంద్రాలను ప్రారంభించారు. వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో శుక్రవారం ఎనిమిదవ కాలనీ, గోదావరిఖని కోదండ రామాలయం, గంగానగర్, చంద్రశేఖర్ నగర్ ప్రాంతాల్లో అన్నప్రసాద వితరణతో పాటు ఐబి కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. సీతారాముల కళ్యాణోత్సవానికి తరలివచ్చే భక్తులు ఎండవేడిమికి గురికాకుండా ఉండాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు హరీష్ రెడ్డి తెలిపారు. ప్రజల కోరికలు సిద్ధించాలని, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకుంటూ ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గంగాజమున తహజీబ్ చాటుతూ ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ మెంబర్ తస్నింబాను జాహిద్ పాషా, అక్బర్, అబ్దుల్ కదీర్, తహసీన్, మొయిన్, రాజ్ మొహమ్మద్, పొలాడి శ్రీనివాస్ రావు, వంశీకృష్ణ, కొండా సురేష్, బొబ్బిలి సతీష్ తదితరులు పాల్గొని భక్తులకు సేవలు అందించారు.

# రాముని పాదక్షేత్రంలో వెల్లివిరిసిన సేవా గుణం!!

**భక్తులకు మజ్జిగ, అరటిపళ్ళ పంపిణీ చేసిన మిత్ర యూత్**
**ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్పై సంధ్యారాణి, కార్పొరేటర్ రజిని**



**పెద్దపల్లి/ రామగుండం: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**శ్రీరామనవమి వేడుకల సందర్భంగా రామగుండం రాముని గుండాల పాదక్షేత్రంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మిత్ర యూత్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, అరటిపళ్ళ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎస్పై సంధ్యారాణి, 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని హాజరై భక్తులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పై సంధ్యారాణి మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, సామాజిక సేవలో యువత ఎప్పుడూ ముందుండాలని మిత్ర యూత్ సభ్యులను ప్రశంసించారు. ఈ సేవలో మిత్ర యూత్ సభ్యులు సాయికిరణ్, గుర్రం సాయి, సాయి, తేజ, మధు, ప్రణయ్, సందీప్, అశ్వంత్ తదితరులు పాల్గొని భక్తులకు సేవలందించారు.

# కూకట్‌పల్లి కోర్టు బార్ కౌన్సిల్ కు కొత్త కమిటీ





**కూకట్ పల్లి,మార్చ్ 27(వార్తాప్రభ):** కూకట్‌పల్లి కోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో గురువారం ఘనంగా ముగిశాయి. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో కోర్టు ప్రాంగణం ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించింది. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో కొత్త కార్యవర్గం పోటీ ద్వారా ఎన్నికైంది.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గోవర్ధన్ రెడ్డి విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా కె. సురేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి. సత్యనారాయణ, కె. శ్రీదేవి ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా శివ ప్రసాద్ గౌడ్, కోశాధికారిగా కె. గోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. క్రీడా కార్యదర్శిగా ఎన్. రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా వి. శ్రీలత ఎన్నికయ్యారు. మహిళా ప్రతినిధిగా చి. ప్రత్యూష ఎన్నికయ్యారు.అదనంగా కార్యవర్గ సభ్యులుగా సోను మిత్తల్, ఎస్. ధనలక్ష్మి, శ్రీకాంత్ టి, నవీన్ కుమార్ ఎం, సందీప్ రెడ్డి ఎస్, కల్యాణి జి, వి. అరవింద్ ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం క్రమబద్ధంగా, పారదర్శకంగా సాగినట్లు న్యాయవాదులు తెలిపారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు న్యాయవాదులు అభినందనలు తెలియజేస్తూ, వారి పదవీకాలంలో బార్ అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం,వృత్తి గౌరవం పెంపొందించే దిశగా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# ఎడిటోరియల్

## హోమ్ స్టేలతో టూరిజం...కూటమి ప్రయోగం

ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం టూరిజానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. చాలా రాష్ట్రాలు దేశాల బడ్జెట్ కి ఎంతో ఆదాయం టూరిజం మీదనే వస్తోంది. ఏపీ అన్నది తీర ప్రాంతాన్ని ఆనుకుని ఉంది. భౌగోళికంగా కలసి వచ్చే అంశగా ఇది ఉంది. దాంతో పర్యాటకానికి పెద్ద పీట వేస్తూ ఏపీని టూరిజం హబ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం సీరియస్ గానే అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా హోమ్ స్టేల కల్చర్ ని కూడా అందుబాటులో విరివిగా ఉంచే ప్రయత్నం చేస్తోంది. చాశ్రీంశీ =ఝుః - కర్ణాటకలో ఐపీఎల్ డిమాండ్స్.. ప్రతీ ఎమ్మెల్యేకు 5 టికెట్స్ కావాలంట! హోమ్ స్టే అంటే ఏమిటి : అసలు కూటమి ప్రభుత్వం చెబుతున్నట్లుగా హోమ్ స్టే అంటే ఏమిటి అని చాలా మందికి డౌట్ రావచ్చు. నిజానికి ఇది ఒక రకమైన వినూత్న ఆతిధ్యం, సంప్రదాయాన్ని కలబోసిన తీరులో సాగే ఆతిధ్యం. పర్యాటకులు తాము పర్యటించే ప్రాంతంలోని స్థానికుల ఇళ్ళలో బస చేస్తారు. అలా వారి ఇంట్లోనే వారితో కలసి నివాసాన్ని పంచుకుంటారు. దాని వల్ల వారికి స్థానికంగా మరింతగా సమాచారం తెలుస్తుంది. హోమ్ సిక్ నెస్ పోతుంది. పర్యాటకానికి సంబంధించి కొత్త విషయాలు గైడ్ అవసరం లేకుండా తెలుసుకోగలుగుతారు. ఇంట్లో ఉన్నట్లుగానే హాయిగా ఉండొచ్చు. దానికి గానూ వారు కొంత మొత్తం ఆ ఇల్లు ఇచ్చిన వారికి చెల్లించవచ్చు. ఇలా ఉభయులకు ఎంతో కలసివచ్చేలా ఈ హోమ్ స్టేల విధానం ఉంటుంది. ఉమ్మడి విశాఖ జిల్లా ఏజెన్సీలో హోమ్ స్టేలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇక్కడ హోటళ్ళు రెస్టారెంట్లు పెద్దగా ఉండవు. అందుకే స్థానికంగా వారి ఇళ్లలో బస చేస్తూ ప్రకృతి అందాలని తిలకిస్తూ వారి నుంచి సమాచారం తెలుసుకుంటూ గొప్ప అనుభూతిని పొందుతారు. ఇక నగరాల్లో అయితే హోటౌళ్ళు, లాడ్జీలలో రెస్టారెంట్లలో దిగి టూరిస్టులు టూర్లు చేస్తారు. అయితే ఏపీలో ఇపుడు ఉన్న హోటళ్ళు సరిపోవని ప్రభుత్వం భావిస్తోంది. పర్యాటకులు ఎక్కువ మంది వస్తే వారిని ఆకర్షించేందుకు హోమ్ స్టే విధానాన్ని ప్రోత్సహిస్తోంది. హోమ్ స్టేల పాలసీతో బడ్జెట్ టూరిజానికి ఆస్కారం ఉంటుంది. ఖర్చు తక్కువగా అవుతుంది. నగరాలలో హోటళ్ళకు పెద్ద ఎత్తున ఖర్చు చేసే కంటే స్థానిక ఇళ్ళలో బస చేయడం వల్ల బడ్జెట్ సేవ్ అవుతుంది. అంతే కాదు, స్థానికులతో పరిచయం పెంచుకునే అవకాశాన్ని హోమ్ స్టేలు కల్పిస్తాయి. హోమ్ స్టేలు స్థానిక జీవిత విధానాన్ని అధ్యయనం చేసేందుకు వారు సంస్కృతి అక్కడి విషయాలను మరింత లోతుగా తెలుసుకునే అవకాశాన్ని అందిస్తాయి. అలాగే హోమ్ స్టేలు ఇంటి వాతావరణాన్ని అందించడమే కాకుండా హోటల్లో బస చేయడంతో పోలిస్తే వాటి ఖర్చులు గణనీయంగా తక్కువగా ఉంటాయి. పర్యాటకులు తాము పర్యటించే నగరాలలో ఎక్కువ కాలం ఉండాలనుకుంటే, హోమ్‌స్టే సరైన ఎంపికగా చెబుతారు. ఏపీ ప్రభుత్వం పర్యాటకులు ఎక్కువగా పెరిగేలా యాక్షన్ ప్లాన్ ని రెడీ చేస్తోంది. అందుకే బారువ నుంచి నెల్లూరు వరకూ బీచ్‌ల అభివృద్ధి చేస్తోంది. అంతే కాదు పర్యాటకుల కోసం హోటళ్లు హోమ్ స్టేలు పెంచేలా పథక రచన చేస్తోంది. కారావాన్ పార్కులని, టెంట్ సిటీల ఏర్పాటుని కూడా చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల తాకిడి తట్టుకునేందుకు అనుగుణంగా 2029 నాటికి 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యాటక శాఖకు దిశా నిర్దేశం చేస్తున్నారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోమ్ స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని సూచించారు. హోమ్ స్టేలను అందుబాటులోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల నుంచే : రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలతో పాటు నగరాలలో జాతీయ అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోమ్ స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. హోమ్ స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశా నిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీ వనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం పది నుంచి పదిహేను ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హెలీ టూరిజంతో పాటుసీ ప్లేన్‌లు : ఇదిలా ఉంటే గండికోట సూర్యలంక అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణని కూటమి ప్రభుత్వం చేపడుతోంది. హౌస్ బోట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహించాలని చూస్తోంది. అలాగే, విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం అవుతోంది.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాలు





**హైదరాబాద్ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** తెలంగాణ భాషా సంస్కృతి క శాఖ, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యంతో రాత్రి సంక్షేమ సంఘం ధాత్రి కళాంజలి ఆదిశంకరాచార్య అద్వైత తత్వం పైన నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో మూడవరోజు కార్యక్రమం మొదలైంది. కార్యక్రమంలో జానపద నృత్యాలు కూచిపూడి నృత్యాలు జానపద గీతాలు అద్భుతంగా ప్రదర్శించారు. జ్యోతి ప్రకాశంలో ఈనాటి ముఖ్యఅతిథి ప్రముఖ ప్రజా వాగేయకారులు కళానిధి మాస్టార్జీ సంస్థ అధినేత స్వర్ణ కంకణ గ్రహీత డాక్టర్ జీ శాంతకుమారి, ఆత్మీయత అతిథి సుధా యాం జాల, గోపాల్ నగర్ కమ్యూనిటీ హాల్ ట్రెజరర్ మూర్తి, అడ్వైజర్ రాజు, పురస్కార గ్రహీత పి అమృత్ కుమార్ పాల్గొన్నారు.

# సాక్షి అబద్ధపు రాతలు - అభివృద్ధికి ఆటంకాలు

### టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్



**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పార్లమెంటు సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి రథసారథి కేశినేని శివనాథ్ (చిన్ని) పై 'సాక్షి' పత్రిక వండివార్చిన కథనం కేవలం అయనపై బురదజల్లే రాజకీయమే అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ అన్నారు. సాక్షి దినపత్రికలో ఎంపీ కేసినేని చిన్ని ప్రతిష్ట దిగజార్చేలా వస్తున్న వార్తలను పరుచూరి ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. క్షేత్రస్థాయిలో ఎంపీ కేశినేని చిన్ని సాధిస్తున్న విజయాలను, ప్రజల గుండెల్లో ఆయన సంపాదించుకున్న నమ్మకాన్ని చూసి తట్టుకోలేక చేస్తున్న కుట్ర లో భాగమే సాక్షి పత్రికలో వస్తున్న బూటకపు కథనాలని పేర్కొన్నారు.? సాక్షి పత్రికకు, వారి వెనుక ఉన్న శక్తులకు ప్రగతి పథంలో పయనిస్తున్న ఎన్టీఆర్ జిల్లాలో అభివృద్ధి ? కనిపించడం లేదా అని ప్రశ్నించారు. విజయవాడలో జరుగుతున్న అభివృద్ధి పనుల మీద ఉన్న శ్రద్ధ, ప్రజా సమస్యల పరిష్కారం మీద ఉన్న ధ్యాస మీకు బులుగు వార్తలుగా కనిపించడం లేదా? అంటూ ఎద్దేవా చేశారు. ? కేవలం వ్యక్తిగత ప్రతిష్ట దిగజార్చడం , సాక్షి పత్రికను అడ్డుపెట్టుకుని కట్టుకథలతో ప్రజలను మభ్యపెట్టాలనుకోవడం వైసీపీ నాయకుల దివాళాకోరుతనానికి నిదర్శనంగా తెలిపారు. ?పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు.. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం అక్షరాలను అమ్ముకోవడం పత్రికా విలువలకు విరుద్ధమని, విజయవాడ ప్రజలకు ప్రజల కోసం ఎవరు పనిచేస్తున్నారో తెలుసు అని పరుచూరి ప్రసాద్ పేర్కొన్నారు. ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదనీ, కేవలం ప్రజా సేవకే అంకితమయ్యారన్నారు. కంచికచర్ల నుండి నందిగామ వరకు, విజయవాడ నగరం నుండి పల్లెటూళ్ల వరకు ఆయన చేస్తున్న అభ్జివృద్ధి ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఎంపీ చిన్ని పై ఎన్ని విషప్రచారాలు చేసినా, ఎన్ని అబద్ధపు కథనాలు అల్లినా.. ప్రజల మనిషిగా చిన్ని కి ఉన్న ప్రజాదరణను ఇసుమంతైనా తగ్గించలేరన్నారు. ఇప్పటికైనా సాక్షి దినపత్రిక యాజమాన్యం, సాక్షి పత్రికను అడ్డుపెట్టుకొని అబద్ధపు వార్తలు రాస్తున్న, రాయిస్తున్న వైసిపి నాయకులు ఎంపీ కేసినేని చిన్నికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలకు సిద్ధం కావాలని హెచ్చరించారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

### అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం





**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం (ఇంద్రకీలాద్రి) పై శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా దేవస్థాన పరిసరాలు భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.?మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు అభిజిత్ లగ్నంలో రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కళావేదికపై శ్రీ సీతారాముల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ వేడుకలో ఆలయ ఈవో శ్రీ శీనా నాయక్ దంపతులు, స్థానాచార్య శ్రీ విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ దంపతులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించారు. ఉప ప్రధాన అర్చకులు శ్రీ కోట ప్రసాద్, ముఖ్య అర్చకులు శ్రీ ఆర్. శ్రీనివాసశాస్త్రి మరియు వేద పండితుల బృందం కల్యాణ క్రతువును జరిపించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఎ. శ్రీనివాసరావు, రాఘవరాజు, శ్రీమతి సరోజినీ దేవి, శ్రీమతి కళావతి తదితరులు పాల్గొన్నారు.? శ్రీరామచంద్రుడు సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు, అభిజిత్ లగ్నంలో జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ప్రతి ఏటా శ్రీరామనవమి నాడు ఇదే సమయంలో కల్యాణోత్సవం నిర్వహించడం అత్యంత శుభప్రదంగా భావిస్తారు. ఈ లగ్నంలో స్వామివారిని దర్శించుకోవడం వల్ల సకల పాపాలు తొలగి, కార్యసిద్ధి కలుగుతుందని భక్తుల నమ్మకం.? చైత్ర శుద్ధ పాడ్యమి నుండి ప్రారంభమయ్యే వసంత నవరాత్రులలో శ్రీరామనవమి ముగింపు ఘట్టం లాంటిది. ప్రకృతి పులకించే వసంత కాలంలో శక్తి స్వరూపిణి అయిన కనకదుర్గమ్మ సన్నిధిలో మర్యాదా పురుషోత్తముడైన రామయ్య కల్యాణం జరగడం ఇక్కడి ప్రత్యేకత.? సీతారాముల కల్యాణం అంటే కేవలం ఒక దైవిక వివాహం మాత్రమే కాదు, ఇది లోక కల్యాణానికి ప్రతీక. ధర్మ రక్షణ కోసం, రాక్షస సంహారం కోసం అవతరించిన రాముడి కల్యాణాన్ని వీక్షించడం వల్ల కుటుంబాల్లో సౌభాగ్యం, శాంతి వర్ధిల్లుతాయని భక్తులు విశ్వసిస్తారు.?ఈ రోజున అందించే వడపప్పు, పానకం కేవలం సాంప్రదాయం మాత్రమే కాదు, ఎండకాలం ప్రారంభంలో శరీరానికి చలువ చేసే ఆరోగ్య సూత్రం కూడా ఇందులో దాగి ఉందని పండితులు పేర్కొన్నారు.

# కనులపండువగా సీతారాముల కల్యాణం

### ఇబ్రహీంపట్నంలో సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్





**ఇబ్రహీంపట్నం, మార్చి 27(వార్తా ప్రభ ప్రతినిధి):**శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు కనులపండువగా జరుగుతున్నాయి. పశ్చిమ ఇబ్రహీంపట్నం, ఫెర్రీ ఏరియాల్లో రామాలయాల్లో నిర్వహించిన సీతారామస్వామి కల్యాణ మహోత్సవ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, వారి సతీమణి శ్రీమతి శిరీష శుక్రవారం పాల్గొన్నారు. సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి,దేవతామూర్తులను దర్శించుకున్నారు ఆయా దేవస్థానాల్లో వేద పండితుల మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కల్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలను అర్చకులు వేసి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ వేడుకల్ని భక్తులతో పాటు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ముందుగా అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సీతారామస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా నిర్వహణ..

### సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ దంపతులు





**విజయవాడ, మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ స్టెల్లా కాలేజి సమీపంలోని సాయిబాబా దేవాలయం వద్ద శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ దంపతులు హాజరై సీతా రాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ప్రతిబింబించాయి.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సతీమణితో కలిసి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయ నిర్వాహకులు వారికి సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి, పూజా కార్యక్రమాలలో భాగస్వామ్యం కల్పించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని వారు భక్తిపూర్వకంగా నిర్వహించారు .ఆలయ పరిసరాలు మంగళవాయిద్యాల నినాదాలతో మార్మోగాయి. వేదపండితులు వేదమంత్రోచ్చారణల మధ్య యాగాలు, హోమాలు నిర్వహించగా, అనంతరం సీతారాముల కల్యాణోత్సవం సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.స్థానిక ప్రజలు, మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణలో నిర్వాహకులు క్రమశిక్షణతో, శ్రద్ధతో ఏర్పాట్లు చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.ఈ వేడుకల సందర్భంగా శ్రీరామ తత్వం ద్వారా "అధికారానికి మించి బాధ్యత ముఖ్యమనే సందేశం", సీతాదేవి తత్వం ద్వారా "కష్టసుఖాలలో సహజీవనం అవసరం", లక్ష్మణుని ద్వారా "కుటుంబ బాధ్యతల పంచుకోవడం", ఆంజనేయుని ద్వారా "నమ్మిన ధర్మం కోసం అంకితభావం" వంటి విలువలను భక్తులకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, ఐక్యత, మరియు సన్మార్గంలో నడవాలనే సంకల్పాన్ని పెంపొందించేలా విజయవంతంగా ముగిసింది.

## పి నైనవరం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం ఉత్సవం



**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ పి నైనవరం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో కన్నుల పండుగ సీతారాముల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో విశేషంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.తమ కోరికలు నెరవేరాలంటూ రాములవారి స్వామివారిని దర్శించుకున్నారు. పూజారి తులసి మంత్రాలతో విరజల్లింది. ఉపన్యాసాలతో భద్రాచలంలో జరుగుతున్న శ్రీరాముడు కళ్యాణ మహోత్సవం గురించి వివరించారు గత 30 సంవత్సరాలుగా అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు అనంతరం ప్రసాదాలు వడపప్పు పానకం పులిహోర పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్ట సోమయ్య, సిరిపరపు సాంబయ్య, ఎమ్ సురేష్, చేబోయిన మస్తాన్ రావు, ఉప సర్పంచ్ చేకూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా నర్సింగ్ విద్య బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు

### 47 నర్సింగ్ పాఠశాలలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం
### లోక్ సభలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నకు సమాధానం



**విజయవాడపశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలో నర్సింగ్ విద్యను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లోక్‌సభలో వెల్లడించారు. నర్సింగ్ విద్యావిధానం, పథకాలు, నర్సింగ్ విద్యకు ప్రోత్సాహం తదితర వాటి వివరాలు కోరుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్ సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న నర్సింగ్ స్కూళ్లను నర్సింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు 'డెవలప్‌మెంట్ ఆఫ్ నర్సింగ్ సర్వీసెస్ ' పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 47 నర్సింగ్ పాఠశాలలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆమోదం తెలిపిందన్నారు. అప్ గ్రేడేషన్ మార్పు నిమిత్తం ఒక్కో సంస్థకు రూ. 7 కోట్ల వరకు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల అమలు బాధ్యత పూర్తిగా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు , కేంద్రపాలిత ప్రాంతాలదేనని మంత్రి స్పష్టం చేశారు . కేటాయించిన నిధుల వినియోగ ధ్రువపత్రాలు , ఎప్పటికప్పుడు నివేదికలు , సమీక్షా సమావేశాల ద్వారా కేంద్రం ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తుందని మంత్రి తెలిపారు .కేవలం అప్‌గ్రేడేషన్‌తో ఆగకుండా, భవిష్యత్తులో ఆరోగ్య అవసరాలతో పాటుగా వనరుల లభ్యతను బట్టి ఈ పథకాన్ని మరింత విస్తరించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు . నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన శిక్షణ, అత్యాధునిక మౌలిక వసతులు కల్పించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.

## ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ - ఆధ్యాత్మిక విశేష ప్రవచనం ఏర్పాటు.




**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న వసంత నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని, శ్రీరామనవమి పర్వదినాన శుక్రవారం సాయంత్రం రాజగోపురం వద్ద ఉన్న కళావేదికపై ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.?ప్రముఖ భాషా ప్రవీణ మరియు సంస్కృత భాషా ప్రచారకులు మైలవరపు లక్ష్మీనరసింహం ఈ ప్రవచనాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు "త్రిశక్తి వైభవం" మరియు "శ్రీరామనవమి విశిష్టత" గురించి భక్తులకు వివరించారు. దుర్గామల్లేశ్వరుల సన్నిధిలో రామకథను వినడం భక్తులకు కనువిందుగా నిలిచింది. అమ్మవారి శక్తికి, రాముని ధర్మానికి ఉన్న అవినాభావ సంబంధాన్ని వారు తమ ప్రసంగంలో చక్కగా విశ్లేషించారు.?కార్యక్రమం అనంతరం ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఈవో శీనా నాయక్ ప్రవచనకర్త మైలవరపు లక్ష్మీనరసింహం గారిని శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.?ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ స్థానాచార్య శ్రీ విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శ్రీ శంకర శాండిల్య మరియు ఇతర దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం వేళ అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ఈ ప్రవచన కార్యక్రమాన్ని వీక్షించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.

# కనుల పండుగ గా శ్రీ సీతారాముల కళ్యాణం

**పెనుగంచిప్రోలు, మార్చి 27( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని అన్ని గ్రామాలల్లో సీతారాముల కళ్యాణం కనుల పండుగ గా భక్త ప్రజలు శుక్రవారం నిర్వహించారు, మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు, పడమర బజారున, జమ్మి చెట్టు, కోదండ రామాలయం నందు మరియు తూర్పు బజారు, దళిత వాడలోని శ్రీ సీతారామస్వామి ఆలయం లో ఉదయం 12 గంటలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణం అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో కూడ నిత్య కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణాన్ని ఆలయ వేద పండితులు కిరణ్ శర్మ, దిలీఫ్ శర్మ లు, ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి బాబు ఆధ్వర్యంలో మంత్రో చ్చరణ మధ్య వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ కళ్యాణ పీఠలపై ఆలయ ఈ ఓ. బి మహేశ్వర రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు దంపతులు వందలాది మంది భక్తులుఈ కళ్యాణ ఉత్సవం పాల్గొన్నారు, అలాగే దళిత వాడ లోని సీతా రామ స్వామి ఆలయం వద్ద కళ్యాణ పీఠలపై ఆది శివా దంపతులు, దుంపల చిన్న గోపి దంపతులు కూర్చో



గా పురోహితులు గా శివ రాం బోట్ల ఆంజనేయ శర్మ పాల్గొని మంత్రోచ్ఛ రణ మధ్య సీతారాముల కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి బోళ్ల రవికుమార్, సొసైటీ. డైరెక్టర్ కనపర్తి శ్రీనివాసరావు, పణితి వీర రాఘవలు, దుంపల. శ్రీను, తుమ్మల, బ్రాహ్మం, అదియ్య, తుమ్మల అశోక్, తమ్మల గోపి, చప్పిడి శ్రీనివాసరావు,ముక్కు కొండలు, బ్రాహ్మం, గోళ్ళ నాగేశ్వరరావు, గుంఢ్ర సాయి, మాజీ మెంబర్ పణితి సీతమ్మ,



ముచ్చు పిచ్చమ్మ, తుమ్మల నాగేశ్వరరావు,ముళ్లగిరి లక్ష్మిణ తదితరులు పాల్గొన్నారు, సాయంత్రం 6 వందల మందికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## చేజర్ల నడివీధిలో ఘనంగా సీతారాముల కళ్యాణం వేడుకలు



**చేజర్ల మార్చి 27 (వార్తాప్రభ)** చేజర్ల మండల కేంద్రంలోని చేజర్ల గ్రామ నడివీధిలో ఉన్న శ్రీ రామాలయం టెంపుల్ దగ్గర చేజర్ల రెడ్డీస్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా సీతారాములకు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సీతారాములకు రెడ్డిస్ వారు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగినది.ఈ వేడుకలకు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శ్రీరాములు వారికి నైవేద్యాలు సమర్పించుకున్నారు.భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి సీతారాముల కల్యాణాన్ని తిలకించారు.అక్కడికి విచ్చేసిన భక్తులకు సీతారాములు ప్రత్యేక ఆకర్షణతో దర్శనమిచ్చారు. శ్రీరామనవమి రోజున సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపి అక్కడకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందని అదేవిధంగా ఈ శ్రీరామనవమిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం మాకు చాలా ఆనందంగా ఉందని చేజర్ల రెడ్డిస్ ఆలయ కమిటీ వారు తెలిపారు.

## జవహర్ నగర్ లో శ్రీ సీతారాముల వారి కళ్యాణం మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న...

**డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్.**
**మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్.**
**జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్.**





**జవహర్ నగర్, మార్చి 27:(వార్తా ప్రభ)**కీసర సర్కిల్ జవహర్ నగర్ లో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మరియు మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, పాల్గొని వివిధ దేవాలయాలను దర్శించి సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి పాల్గొన్న భక్తులకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో వైభవంగా సీతారాముల కళ్యాణం..





**పెనుగంచిప్రోలు, మార్చి 27( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునందు శుక్రవారం శ్రీ పరాభవ నామ సంవత్సర శ్రీరామ నవమి పర్వదినాన ఉదయం గం. 09.42 ని.లకు దేవస్థాన నిత్య కల్యాణ మండపము నందు శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా శ్రాస్రోత్తముగా నిర్వహించడం జరిగింది అనంతరం భక్తులకు ప్రసాదం, పానకం వితరణ చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బి,మహేశ్వర రెడ్డి , ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపిబాబు, అరుణ దంపతులు, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు దంపతులు,ఆలయ సిబ్బంది , గ్రామ పెద్దలు మరియు అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# త్వరలో అమరావతిలో సూఫీ మత గురువుల కాన్ఫరెన్స్

**● ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం మత గురువుల రాక ● అంతర్జాతీయ స్థాయిలో రాజధాని అమరావతికి గుర్తింపు రావాలని ప్రత్యేక దువా ● సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా**

**అమరావతి, మార్చి 27(వార్తా ప్రభ ప్రతినిధి):**త్వరలో అమరావతిలో లక్ష మందితో సూఫీ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు సూఫీ మత గురువులు మరియు రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా. విజయవాడలో రంజాన్ పండుగ తర్వాత జరుపుకునేఈద్ మిలాప్ ను రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూఖ్ షూబ్లీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అల్తాఫ్ బాబా మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత మొట్ట మొదటిసారిగా ఈద్ మిలాప్ నిర్వహించడం శుభపరిణామని అన్నారు.రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి కోరుతూ త్వరలోనే సూఫీ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.ఈ కాన్ఫరెన్స్ లో ఇరాక్, ఇరాన్, బాగ్దాద్ లాంటి అనేక ముస్లిం దేశాల నుండి సయ్యద్ హాసిమ్ గిలానీ, షేక్ మొహమ్మద్ సాహిబ్ ఇక్బాల్ షమీ లాంటి ప్రపంచ ప్రఖ్యాత ముస్లిం ప్రముఖులు, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ దర్గాల పీఠాధిపతులు తో కలిసి లక్ష మందితో భారీ స్థాయిలో నిర్వహిస్తామని అన్నారు. కాన్ఫరెన్స్ అనంతరం రాష్ట్ర రాజధాని అమరావతికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలని కోరుతూ ప్రత్యేక దూఆ



(ప్రార్ధన) నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు అల్తాఫ్ బాబా.ఈద్ మీలాప్ కార్యక్రమంలో మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫారూఖ్, ప్రభుత్వ సలహాదారులు షరీఫ్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, బోండా ఉమా, యార్లగడ్డ, టిడిపి పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న కత్తురోజు రామకృష్ణ

**ఆవుదుడ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేసిన రామకృష్ణ**

**ఇబ్రహీంపట్నం, మార్చి 27(వార్తా ప్రభ ప్రతినిధి):** దారు శిల్పకళా కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు కత్తురోజు రామకృష్ణ. త్వరలో జరగనున్న విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తనను ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్న పొట్లూరు చిరంజీవి ఆచార్య ను కూడా ఆవుదుడా గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జాతీయ కార్పెంటర్స్ డే సందర్భంగా కొండపల్లి కిల్లా రోడ్డు బొమ్మల కాలనీలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు రామకృష్ణ. అనంతరం ఆయన మాట్లాడుతూ చెక్క పని చేసే దారుసిల్పులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా కొండపల్లిలో తెల్లపునికి చెట్లు లభించకపోవడం, ఆర్థికంగా అవకాశాలు లేకపోవడంతో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



విశ్వబ్రాహ్మణులకు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అవకాశాలు కల్పించేందుకు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామని చెప్పారు. పోరాడేందుకు తనకు అందరి సహకారం కావాలని ఏప్రిల్ 12న జరిగే ఎన్నికలలో ఆవుదుడ గుర్తుపై వేసి అఖండ మెజార్టీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# కనుల పండుగగా "రాములోరి కళ్యాణం"

**● భక్తి పారవశ్యంతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ● శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలి - వాసంశెట్టి సత్యం**
**● పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం - భక్తులతో కళకళలాడిన దేవాలయాలు**

**రామచంద్రపురం::మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రామచంద్రపురం నియోజవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. రామచంద్రపురం పట్టణంతో పాటు తాడిపల్లి, యర్రపోతవరం, వెలంపాలెం, పాణింగపల్లి, సత్యవాడ, గంగవరం, నెలపర్తిపాడు, ముచ్చేరువు గ్రామాల్లో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ శ్రీరాముడు సత్యం, ధర్మం, నీతి, నిజాయితీకి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ శ్రీరాముడి ఆదర్శాలను జీవితంలో ఆచరించాలని తెలిపారు. ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని దర్శించుకోవడం ఎంతో పుణ్యమని అన్నారు.ఈ కార్యక్రమాల్లో కూటమి పార్టీ నాయకులు, ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు, యువకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి పారవశ్యంతో శ్రీరాముల వారి కళ్యాణాన్ని వీక్షించి తరించారు.



గ్రామాల్లో ఎక్కడ చూసినా శ్రీరామనామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆయా దేవాలయ కమిటీ సభ్యులను వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలు

**గన్నవరం, మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీ రాముని ఆశీస్సులు ఉండాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు. నియోజకవర్గవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఉంగుటూరు మండలం ఆత్కూరు, గన్నవరం మండలం దావాజీగూడెం, విజయవాడ రూరల్ ఎనికేపాడు గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా దావాజీగూడెంలోని గొంది బాబయ్య చారిటబుల్ ట్రస్ట్ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం కు చెందిన భూముల వివాదం ఎట్టకేలకు సానుకూలంగా పరిష్కారమైందని ఆలయ నిర్వాహకులు, అర్చకులు యార్లగడ్డకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 130 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ దేవస్థానం భూపోరాటంలో, నాడు 1918లో చల్లపల్లి రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ జోక్యం చేసుకుని ఈ ఆస్తిని కాపాడగా, నేడు మళ్లీ అదే వంశానికి చెందిన యార్లగడ్డ వెంకట్రావు ఆ ఆస్తిని కాపాడారని



తెలిపారు. గన్నవరం విమానాశ్రయ విస్తరణలో భాగంగా ప్రభుత్వం సేకరించిన ఆలయానికి చెందిన 4 ఎకరాల 32 సెంట్ల భూమిని గతంలో 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ట్రస్టుకు అన్యాయం జరిగిందని వాపోయారు. దీనిపై ప్రస్తుత ఎమ్మెల్యే అసెంబ్లీలో గళమెత్తడంతో ప్రభుత్వం స్పందించి, అమరావతిలోని వెలగపూడిలో సుమారు 4,330 గజాల నివాస స్థలం, 1,950 గజాల వాణిజ్య స్థలం కేటాయించారని చెప్పారు. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి ప్రస్తుత విలువ సుమారు 19 కోట్ల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ దావాజీగూడెం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ భూములను కాపాడి, దేవుడి ఆస్తిని తిరిగి దేవుడికే దక్కేలా చేయడంపై తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఆయన, గతంలో చల్లపల్లి రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ స్వయంగా చొరవ తీసుకుని ఈ ఆలయ భూములను దేవుడికి ఇప్పించారని, అయితే గత పదేళ్లలో కొందరు పాలకులు ఆ పవిత్రమైన భూములను కూడా కాజేయాలని చూడటం అత్యంత విచారకరమని అన్నారు.

## నిత్య అన్నదానంనకు విరాళాలు అంద జేసిన భక్తులు



**పెనుగంచిప్రోలు, మార్చి 27( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలోజరుగుతున్న నిత్య అన్నదాన ప్రసాద వితరణ కొరకు దాతల నుండి విరాళములు స్వీకరించుట జరిగినది. విరాళం దాతలు. ఆరుదల గోపి తక్కెలపాడు గుంటూరు జిల్లా రూ.11,116/లు మరియు బాపట్ల జిల్లా వల్లభాపురం గ్రామానికి చెందిన వంగాగోపిరెడ్డి వారి కుమారుడు జయ ఆదిత్య రెడ్డి పేరున రూ 10,116/ లు ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి జంగం శ్రీనివాసరావు కి అందజేశారు.అనంతరం వారికి వేద పండితులచే ఆశీర్వాచం తీర్ధ ప్రసాదాలు అందజేశారు..
వైభవోపేతంగా శ్రీరామనవమి వేడుకలు..

## పట్టు వస్త్రాలు సమర్పించిన దండు బోయిన విశ్వనాథ్ ,వినీత దంపతులు.



**మచిలీపట్నం మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సుకర్లాబాద్ 10వ డివిజన్ యాదవుల వీధిలో కొలువై ఉన్న రామాలయం లో శ్రీరామన వమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దండు బోయిన విశ్వనాథ్ వినీత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కుటుంబ సమేతంగా స్వామి వారికి కళ్యాణ వేడుకలను వైభవంగా జరిపించారు. దేవాలయంను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామునుండే భక్తులు నూతన వస్త్రాలను ధరించి భక్తిశ్రద్దలతో ఆలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. వేద పండితులు మంత్రోచ్ఛరణ తో స్వామివారి కళ్యాణం నిర్వహించిన నవ దంపతులను ఆశీర్వదించారు. స్వామి వారి కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. పానకం, వడపప్పు బెల్లం ప్రసాదమును స్వీకరించిన భక్తులు సమాజం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. వెంకట దుర్గాప్రసాద్ (మెకానిక్ నాని), మేకల పాండురంగారావు భక్తులకు అన్న ప్రసాద సమారాధన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ ప్రెసిడెంట్ బ్రహ్మం, సెక్రెటరీ నాగరాజు, ట్రెజరర్ మేకల శీను, భక్తులు బుజ్జి, పద్మ, కొండ, లక్ష్మి, రామ్మోహన్ రావు, కనకదుర్గ రాజేష్, జంపాని శ్రీనివాసరావు, బాలాజీ, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దోకిపర్రు మహాక్షేత్రంలో కనులపండువగా సీతారాముల కల్యాణం....



**గుడ్లవల్లేరు:మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని దోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం శుక్రవారం సాయంత్రం భక్తి పారవశ్యంతో కనులపండువగా నిర్వహించారు. తిరుమలలో నిర్వహించే సంప్రదాయాన్ని అనుసరిస్తూ, సాయంత్ర వేళలో ఈ దివ్య కల్యాణాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో, శోభాయమానమైన విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. దేవస్థానం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. వేద మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల దివ్య కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆ దృశ్యాన్ని వీక్షించి తరించారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, మెయిల్ సీఈఓ పీవీ సుబ్బారెడ్డి, సుమలత, పీ నాగిరెడ్డి, ప్రసన్న దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కల్యాణం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

## శ్రీ రాముని బాటలో భారతదేశం....



**గుడ్లవల్లేరు:మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వ ం న దేశాన్ని పరిపాలించిన శ్రీ రాముడు వేసిన బాటలో ప్రస్తుత భారతదేశం నడుస్తుందని శ్రీ సేవ చైర్మన్, ప్రముఖ సినీ నిర్మాత చల్లపల్లి అమర్ ప్రసాద్ అన్నారు. శ్రీ రామనవమిని పురస్కరించుకుని మండలంలోని కౌతవరం చిన హరిజనవాడ రామాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల స్వాములవారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఒకే బాణం, ఒకటే మాట అనే ధర్మాన్ని పాటిస్తూ మనం దానిని కాపాడినప్పుడు అది మనల్ని రక్షిస్తుందని అమర్ పేర్కొన్నారు. చైర్మన్ అమర ప్రసాద్ ఆర్థిక సాయంతో వందలాది మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత స్వామివార్లకు నూతన పట్టు వస్త్రాలను ఆయన చేతుల మీదుగా సమర్పించారు. ఆయనను గ్రామస్తులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. రామాలయ కమిటీ చైర్మన్ మద్దాల జగన్ దంపతులు పీటలపై కూర్చొని స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. గురుస్వామి ఆకురాతి సూర్యప్రకాశరావు బంద సభ్యులు తోకల వెంకటేశ్వరరావు(బాబు), ముకుందరావు, రాంబాబు, నాగయ్య న్యూ టెక్నాలజీ ఆర్కెస్ట్రాతో భక్తి భజన పాటల కార్యక్రమాన్ని వీనులవిందుగా ఆలపించి భక్తులను అలరించారు. అర్చక స్వామి శ్రీరామ్ మూర్తి, మద్దాల కష్ణారావు, పెద్దోడు తదితరులు పాల్గొన్నారు. అలాగే గుడ్లవల్లేరు డిగ్రీ కాలేజీ రోడ్డులో కూసం ఫౌండేషన్ అధినేతలు కూసం కష్ణమోహనరావు, కూసం కష్ణంరాజు సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి కల్యాణంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ కొసరాజు బాపయ్యచౌదరి ఆధ్వర్యంలోని తూర్పు వైపు చెరువు గట్టున రామాలయంలో స్వామివారి కళ్యాణాన్ని డాక్టర్ అగ్నిహోత్రం ఫణిగోపాల్ నిర్వహించారు. వేమవరంలోని శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో వేద పండితుడు రుద్రపాక శరశ్చంద్ర సంతోష్ స్వామివారి కళ్యాణాన్ని వేద మంత్రోచ్చరణ నడుమ చేపట్టారు. కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ఆధ్యాత్మిక సందడి!!

- భక్తిశ్రద్ధలతో సీతారాములకు పట్టువస్త్రాల సమర్పణ
- అన్నదానంతో అలరించిన సాయి భక్తులు
- దాతల సహకారంతో ఘనంగా వేడుకలు
- మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణం, అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ, గత ఎనిమిది సంవత్సరాలుగా భక్తుల సహకారంతో శ్రీరామనవమి రోజున సాయిబాబా స్వయంగా అన్నం వండి వడ్డించే ఆనవాయితిని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలో భాగంగా ప్రధాన దాతలు కందగట్ల తరుణీ-అజయ్, మంద శారద-రమేష్ సమర్పించిన పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను భక్తులతో కలిసి ఊరేగింపుగా తీసుకెళ్లి రామ మందిరంలో సమర్పించారు. షిరిడి సాయినాథుని ఆశీస్సులతో ఈ సంప్రదాయాన్ని ఏటా దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని, భక్తుల సూచనల మేరకు కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాంపల్లి శ్రీనివాస్ శర్మతో పాటు కలవేణి మల్లేశం, తంబాడి శంకర్, మెరుగు ప్రసాద్, సిరికొండ కోటి, ఎం.రాము, ఆర్టీసీ చందు, పి.రాములు యాదవ్, కె.కె. స్వామి, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అలరించిన శ్రీరామ కల్యాణోత్సవం నాటిక ప్రదర్శన





**మల్కాజిగిరి :మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని సఫిల్ గూడా జైన్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాంగణంలో శ్రీరామ కల్యాణోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా బాలాజీ భావన నిలయంలో రామాయణం లో అత్యంత రసవత్తరమైన శ్రీ దశరధ మహారాజు ఇచ్చిన వరాల కైకేయ శిరమా వనవాసం భారత పట్టాభిషేకం జరుపమని పట్టు పడడం ఇతివృత్తంగా నాటిక ను పలువురు మహిళలు, చిన్నారులు ప్రదర్శించారు. శ్రీరామనవమి సందర్భంగా మల్కాజిగిరిలోని శ్రీ కన్యక పరమేశ్వరి దేవాలయంలో నవమి ఉత్సవాలను శ్రీరాముని కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులతో పాటు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు వివిధ ఆలయాలలో ఏర్పాటుచేసిన కల్యాణ వేడుకలలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**మల్కాజిగిరి :మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండువగా సాగాయి. శుక్రవారం మల్కాజిగిరి లో శ్రీరామ నవమి మహోత్సవాన్ని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో జరిగిన స్వామి వారి కళ్యాణ వేడుకల్లో గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ దంపతులు, కాలనీ వాసులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హనుమాన్ పేట సామాజిక భవనం లో, మీర్జాలగూడ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వేడుకలు ఘనంగా జరిగాయి. మౌలాలి సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మౌలాలి డివిజన్ పరిధిలోని సుధా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు వేద పండితులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అసోసియేషన్ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అప్పారావు , కుటుంబరావు , కిరణ్ స్థానికులు పాల్గొన్నారు.




# సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగిన చోట సుభిక్షం, శాంతి నెలకొంటాయి

### మాజీ ఎమ్మెల్యే ఎం బిక్షపతి యాదవ్





**శేరిలింగంపల్లి,మార్చి 27 (వార్తాప్రభ):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మియాపూర్,కొండాపూర్ పరిధిలో సీతారాముల కల్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ సీతారాముల కల్యాణం కేవలం వివాహ వేడుక మాత్రమే కాకుండా విశ్వాసం, గౌరవం,ధర్మబద్ధమైన అనురాగానికి ప్రతీక అని అన్నారు. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడై నిలవాలనే ఆదర్శాన్ని ఈ కల్యాణం ప్రపంచానికి చాటి చెబుతుందని పేర్కొన్నారు. శ్రీరాముడు ధర్మానికి ప్రతిరూపం కాగా సీతమ్మ క్షమాగుణానికి మారుపేరని,వీరిద్దరి కలయిక ధర్మం--శాంతి సమ్మేళనమని తెలిపారు.సీతారాముల కల్యాణం జరిగిన చోట సుభిక్షం, శాంతి నెలకొంటాయని ప్రజల విశ్వాసమని అన్నారు.శ్రీరామనవమి సందర్భంగా మియాపూర్ సాయిరాం నగర్, ప్రశాంతి నగర్, దీప్తి శ్రీనగర్, మదీనాగూడ, కొండాపూర్ మసీదు బండ ప్రాంతాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.ఇదే సందర్భంగా కొండాపూర్ మసీదు బండలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.అలాగే మియాపూర్ డివిజన్ ప్రగతి ఎన్క్లేవ్ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలోనూ ఆయన హాజరయ్యారు.ఈ వేడుకల్లో స్థానిక నాయకులు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు.

## శ్రీ సీతారాములకు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన కాంతారావు



**కూకట్ పల్లి,మార్చ్ 27,(వార్త ప్రభ).** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో ని పలు దేవాలయాలలో, డివిజన్ లలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని స్థానిక భక్తులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి నిజామాబాద్ జిల్లా బిజెపి ఇన్ ఛార్జ్ కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇన్ ఛార్జ్ మాధవరం కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్,బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ గౌడ్ , సూరిబాబు, మురళి, ప్రేమ్,మధు గౌడ్,జిల్లా 11 సంవత్సరాల మోడీ గారి సుపరిపాలన జాయింట్ కలిగిన నర్వ పవన్, జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్ , తేజ రెడ్డి, మాధవ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మూగబోయిన పేదల పెన్నిధి గరీబోళ్ల కిరణం

### కాంగ్రెస్ నాయకుడు కన్నేరాజు కన్నుమూత





**జవహర్ నగర్, మార్చి 27: (వార్తా ప్రభ)**జవహర్ నగర్లో విషాదం చోటుచేసుకుంది.జవహర్ నగర్ నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం పోరాడిన ధీశాలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గరీబోళ్ల నాయకుడు, కన్నేరాజు తుదిశ్వాస విడిచారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని కార్మిక నగర్ లోని తన స్వగృహంలో ఆయన మృతి చెందడం స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.పేదల కోసం అలుపెరగని పోరాటంచేసిన దీశాలి కేవలం నాయకుడిగానే కాకుండా, పేదల పక్షపాతిగా చిరస్మరణీయమైన సేవలు అందించారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాల సాధన సుమారు 1500 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిది. కార్మిక బంధువు కార్మిక నగర్ ఏర్పాటులో అక్కడి ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయనది కీలకపాత్ర. కన్నేరాజు మరణం పట్ల జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "కన్నేరాజు మరణం కాంగ్రెస్ పార్టీకి జవహర్ నగర్ ప్రజలకు తీరని లోటు.1500 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప నాయకుడు ఆయన. పేదల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ గుర్తుంటుంది."అని శ్రీకాంత్ యాదవ్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. జవహర్ నగర్ కాంగ్రెస్ తమ సీనియర్ నాయకుని మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసింది.తన నాయకుడిని కోల్పోవడంతో కార్మిక నగర్ వాసులు శోకసముద్రంలో మునిగిపోయారు. కన్నేరాజు భౌతిక కాయానికి నివాళులర్పించేందుకు భారీగా అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు తరలివస్తున్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యం

- బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు
- సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్.



**జవహర్ నగర్, మార్చ్ 27: (వార్తా ప్రభ)**బాటసారుల దాహార్తిని తీర్చాడమే లక్ష్యమని సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్ తెలిపారు. ఎండలు మండుతున్న వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జవహర్ నగర్ పరిధిలోని 28వ డివిజన్, చంద్రాపూరి డివిజన్ మదర్ తెరిసా వికలాంగుల కాలనీలో శ్రీరామనవ మి ప్రత్యేక పర్వదినాన్ని పురస్కరించుకొని చలివేంద్రాన్ని కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ ఏర్పాటు చేశారు. దివంగత బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ నిహారిక వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, విశ్వకర్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాష పెల్లి రమేష్ చారి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిహారిక వెంకట్ గౌడ్ మాట్లాడుతూ, సమాజ సేవలో శ్రీకాంత్ గుర్తుగా ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు శ్రీకాంత్, తండ్రి అయిన బూడిద వెంకటేష్ చేపట్టడం అభినందనీయమని అన్నారు. వేసవి కాలంలో మంచినీటి అవసరం ఎంతో ఉంటుందని, ముఖ్యంగా కార్మికులు, ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ, పేదల కోసం ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలకు ఎప్పుడూ తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కాలనీ అభివృద్ధికి, ప్రజా సేవకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మంచినీరుతో పాటు వారానికి ఒకసారి మజ్జిగ అందజేయడం ప్రతి సంవత్సరం ఈ చలి వేంద్రం ఏర్పాటు చేయడం పట్ల వర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య, మహేందర్ యాదవ్, మాట్లా వినయ్,భాస్కర్ గౌడ్, కిషోర్, దివాకర్, ఎం మంజుల,రవి,కే శ్రీను, కే వెంకటేష్, కిరణ్,భరత్ మీనాక్షి, కే వెంకటేష్, బాలమురళి, బి శ్రీను,బి బాబు, సంతోష్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం.

### పాల్గొన్న మేడ్చల్ బిఆర్ఎస్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి.



**జవహర్ నగర్, మార్చ్ 27: (వార్తా ప్రభ)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో సీతారాముల కళ్యాణ మహోత్సవం శు క్రవారం జవహర్ నగర్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి హాజరై సీతారామ చంద్రులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ జవహర్ నగర్ లో సీతారాముల కల్యాణానికి ఆధ్యాత్మికత ఉట్టి పడేలా భక్తకోటి మురిసేలా ఘనంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాములోరి కళ్యాణ ఘట్టాన్ని కనులారా వీక్షించి తరించినందుకు జవహర్ నగర్ భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం ఆనందంగా ఉందన్నారు .సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ముధాభావమ అన్నారు. సీతారామ చంద్రుల దయవల్ల జవహర్ నగర్ ప్రజలు శాంతి సౌభాగ్యాలతో ప్రకృతి పచ్చదనంతో పాడిపంటలతో విరసిల్లాలని కోరుకున్నట్టు మిథిలా ధీశుని దివ్య ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, యువజన నాయకుడు భార్గవ్ రామ్, బిఆర్ఎస్ శ్రేణులు, రాజశేఖర్, పోలాస సాయి, సిద్ధులు యాదవ్, కొండల్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్కౌట్స్ సేవా నిరతి!!

- పోలీసు యంత్రాంగానికి అండగా నిలిచిన వాలంటీర్లు
- ఎండను సైతం లెక్కచేయక సేవలందించిన వైనం
- యువతలో సేవాభావం పెరగాలి
- గోదావరిఖని ఏసిపి మడత రమేష్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖనిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, క్రమశిక్షణతో విశేష సేవలందించిన సింగరేణి స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాన్ని రామగుండం ఏసీపీ మడత రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ పరిసరాల్లో రద్దీని నియంత్రించడంలోనూ, వృద్ధులకు, దివ్యాంగులకు దర్శనం కల్పించడంలో వీరు చూపిన చొరవ ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా నిరంతరం భక్తులకు తాగునీరు అందిస్తూ, క్యూ లైన్లను క్రమబద్ధీకరించిన స్కౌట్స్ సేవలు పోలీసు యంత్రాంగానికి ఎంతో చేదోడువాదోడుగా నిలిచాయని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువతలో క్రమశిక్షణ, సేవాభావం పెరుగుతాయని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇంతటి స్ఫూర్తిదాయకమైన సేవలు అందించిన విద్యార్థులను, వారిని నడిపించిన స్కౌట్ మాస్టర్లను ఏసీపీ అభినందిస్తూ భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు పోలీసు అధికారులు కూడా పాల్గొని స్కౌట్స్ సేవలను కొనియాడారు.

## ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం.



**కూకట్ పల్లి, మార్చ్ 27(వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్ అసోసియేషన్ లో శ్రీరామ నవమి పురస్కరించుకొని రాములవారి కల్యాణం శోభయమానంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవభూషణం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ నగర్ లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని ఇలానే ప్రతి పండుగను జరుపుకోవాలని సూచించారు.రేపటి తరానికి ఉపయోగపడేలా ప్రతి ఒక్కరు రామాయణం చదవడం ద్వారా జీవిత సత్యాలు తెలుస్తాయని రాముడిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు టీ.నర్సింలు,బాలు యాదవ్,ఎర్రన్న,పరమేష్ గౌడ్,వెంకటేష్,లక్ష్మీనారాయణ, కాసీం యాదవ్,సోపాన్ రావు,రాములు,కృష్ణ కాలనీ వాసులు,భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నాపురం స్మశాన వాటికలో వృద్ధుడి మృతి.



**జవహర్ నగర్, మార్చి 27 (వార్తా ప్రభ)**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని చెన్నాపురం స్మశాన వాటికలో వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలిపారు. మరణించిన వ్యక్తి సుమారు 50 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉంటాడని చెన్నాపురం ప్రాంతంలో భిక్షాటన చేస్తూ ఉంటాడని పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దావకానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## సీతారాముల కల్యాణ మహోత్సవంలో డాక్టర్ నరేష్



**కూకట్ పల్లి, మార్చ్ 27(వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్ అసోసియేషన్ లో శ్రీరామ నవమి పురస్కరించుకొని రాములవారి కల్యాణం శోభయమానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ హనుమాన్ నగర్ లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని ఇలానే ప్రతి పండుగను జరుపుకోవాలని సూచించారు.రేపటి తరానికి ఉపయోగపడేలా ప్రతి ఒక్కరు రామాయణం చదవడం ద్వారా జీవిత సత్యాలు తెలుస్తాయని రాముడిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాలు యాదవ్,భూపాల్ రెడ్డి,రాజిరెడ్డి,శ్రీకాంత్ యాదవ్, సిద్ధారెడ్డి,జోగారావు, కామయ్య,పాల్గొన రావు,సోపాన్ రావు,కాలనీ వాసులు,భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం

● మైలవరం నియోజకవర్గంలోని ఊర్మిళ నగర్, శాంతినగర్,కవులూరు,పినపాక, జి.కొండూరు గ్రామాలలో దేవతామూర్తులను దర్శించుకున్న కోగంటి సత్యం




**జి.కొండూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం శ్రీ సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొని దేవతామూర్తులను దర్శించుకున్నారు.మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం,జి.కొండూరు మండలాల్లోని వివిధ గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలకు హాజరైన కోగంటి సత్యం స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు.జి.కొండూరు మండలంలోని పినపాక గ్రామంలో వేంచేసియున్న రామాలయం లో, కొండపల్లి శివారు శాంతి నగర్, జి.కొండూరు, ఊర్మిళ నగర్ లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. సీతారాముల స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో పినపాక గ్రామ మాజీ సర్పంచ్ గరికపాటి జయపాల్,ఆలయ కమిటీ వాకధాని నాగేశ్వరరావు, వేములకొండ వేణు, గరికపాటి స్వామి దాసు,నక్కనబోయిన జగదీష్, గాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో ఘనంగా నవమి వేడుకలు

● పట్టణంలోని శ్రీరామనవమి పందిళ్ల సందర్శన ● భక్తులతో కలిసి ఉత్సాహంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ,మార్చి 27 (వార్తాప్రభ) :** శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోనీ శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలోనూ మరియు మెయిన్ సెంటర్‌తో మరియు 15వ వార్డు శ్రీరామ్ నగర్‌లో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి పందిళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమినేతలతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పందిళ్లలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన సౌమ్య నిర్వాహకులను అభినందించారు.భక్తులతో మమేకమై వారికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఈ పవిత్ర పర్వదినం ప్రజల్లో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. శ్రీరాముని ఆదర్శాలు ప్రతి ఒక్కరూ జీవితంలో అనుసరించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.

# రేపు అమర జ్యోతి ఉమేష్ చంద్ర - 60వ జయంతి

● రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు ● నేరస్తులకు సింహం... సామాన్యులకు అండగా నిలిచిన మహానేత ● హైదరాబాద్ ఎస్ఆర్ నగర్, తెనాలి విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు



**హైదరాబాద్,మార్చి 27 (వార్తాప్రభ) :** పోలీసు యూనిఫాం చాలా మందికి అధికారానికి ప్రతీక. కానీ ఉమేష్ చంద్ర గారికి అది ఒక వ్రతం --- ప్రజలను కాపాడే పవిత్ర బాధ్యత. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీస్ చరిత్రలో ఆయన పేరు ధైర్యం, త్యాగానికి చిరస్థాయిగా నిలిచింది. కేవలం 33 ఏళ్ల వయసులోనే విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి, నిజమైన పోలీసింగ్ అంటే సేవ, సమర్పణ అని నిరూపించారు. ఉమేష్ చంద్ర గారు కఠినత్వం మరియు మానవత్వం కలగలిపిన అరుదైన వ్యక్తిత్వం. నేరస్తులు, నక్సలైట్లపై ఆయన కఠిన వైఖరి భయానకంగా ఉండేది. అదే సమయంలో సామాన్య ప్రజల పట్ల ఆయన చూపిన మమకారం ఆయనను నిజమైన "ప్రజల అధికారి"గా నిలబెట్టింది. ఈ ప్రత్యేక లక్షణాల వల్లే ఆయన పేరు నేటికీ ధైర్యానికి ప్రతీకగా నిలిచింది. 1966 మార్చి 29న గుంటూరు జిల్లా పెదపూడి గ్రామంలో జన్మించిన ఉమేష్ చంద్ర గారు చిన్నప్పటి నుంచే ప్రతిభావంతుడు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివి, నిజాం కాలేజీలో ఆర్థిక శాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేసి యూనివర్సిటీ టాపర్‌గా నిలిచారు. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో 1991లో సివిల్ సర్వీసెస్‌లో ఎంపికై ఐపీఎస్‌గా చేరారు. నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న సమయంలోనే ఆయన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. వరంగల్‌లో అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన సమయంలో నక్సలైట్లపై ధైర్యంగా పోరాడారు. అనంతరం పులివెందుల, కడపలో విధులు నిర్వర్తిస్తూ ఫ్యాక్షన్ రాజకీయాలను అణచివేశారు. కడప ఎస్పీగా ఉన్నప్పుడు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయి. అందుకే ఆయనను "కడప సింహం"గా ప్రజలు అభివర్ణించారు. ఆయన పోలీసింగ్‌కు కొత్త నిర్వచనం ఇచ్చారు. పోలీస్ స్టేషన్లను ప్రజలకు అందుబాటులో ఉండే సేవా కేంద్రాలుగా మార్చి, స్వయంగా ప్రజల సమస్యలు విన్నారు. 1998లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలను కడపలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా నిర్వహించి ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని పెంచారు. "ఉమేష్ చంద్ర లాంటి ఒక్క అధికారి ఉంటే చాలు, ప్రజాస్వామ్యం నిలుస్తుంది" అన్న మాటలు అప్పట్లో వినిపించాయి. కులం, మతం, ప్రాంతం అనే తేడా లేకుండా న్యాయం చేయడం ఆయన లక్ష్యం. నేరస్తులపై కఠినంగా వ్యవహరించినా, నిరపరాధులకు అండగా నిలిచారు. కరీంనగర్‌లో ఎస్పీగా పనిచేసిన సమయంలో శాంతి భద్రతలను పునరుద్ధరించారు. హైదరాబాద్‌లో ఎఐజీగా ఉన్నప్పుడు కూడా తన నాయకత్వంతో అందరినీ ప్రేరేపించారు. అయితే నక్సలైట్లపై ఆయన తీసుకున్న కఠిన వైఖరి ఆయన ప్రాణాలను తీసింది. 1999 సెప్టెంబర్ 4న హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్ సమీపంలో జరిగిన దాడిలో ఆయన వీరమరణం పొందారు. అప్రతీక్షితంగా జరిగిన ఆ దాడిలో కూడా ఆయన వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఆయుధాలు లేకున్నా దాడి చేసిన వారిని ఎదిరించిన ఆయన ధైర్యం నేటికీ ఉదాహరణగా నిలిచింది. ఆయన మరణం రాష్ట్రాన్ని కలచివేసింది. కానీ అదే సమయంలో ఆయనను అమరుడిగా నిలబెట్టింది. ఆయన సేవలను స్మరించుకుంటూ ఎస్ఆర్ నగర్, తెనాలి ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఆయన జయంతి, వర్ధంతి సందర్భంగా ప్రజలు పెద్దఎత్తున నివాళులు అర్పిస్తారు. ప్రజల మధ్య ఆయనకు ఉన్న అనుబంధం ఎంతో గొప్పది. కడప నుంచి ఆయన బదిలీ అయినప్పుడు వేలాది మంది రోడ్లపైకి వచ్చి అడ్డుకున్నారు. ఆయనను వెళ్లనీయకుండా కన్నీళ్లు పెట్టుకున్నారు. అది ఒక అధికారి పట్ల ప్రజల ప్రేమకు నిదర్శనం. 60వ జయంతి సందర్భంగా మరోసారి ఒక నిజం స్పష్టమైంది --- నిజమైన నాయకులు ఎప్పటికీ మరణించరు. వారి ఆలోచనలు, సేవలు, త్యాగం ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతాయి. ఉమేష్ చంద్ర గారి జీవితం పోలీసింగ్‌లో ఒక అధ్యాయం కాదు... ఒక యుగం. ఆయన చూపిన మార్గం నేటి యువతకు, పోలీసు అధికారులకు మార్గదర్శకం. నిజమైన శక్తి అధికారంలో కాదు... సేవలో ఉందని నిరూపించిన మహానేత చదలవాడ ఉమేష్ చంద్ర గారు. ఆయన పేరు చరిత్రలోనే కాదు... ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. మహనీయుడు, ధైర్యసాహసాల ప్రతిరూపం అయిన ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర 60వ జయంతిని మార్చి 29, 2026న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించనున్నారు. పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించ నున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్, గుంటూరు జిల్లా తెనాలి ప్రాంతాల్లో ఉన్న ఆయన విగ్రహాల వద్ద ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు నివాళులు అర్పించనున్నారు

# ఓలా ఎలక్ట్రిక్ ఎండ్ ఐస్ ఏజ్ క్యాంపెయిన్ ప్రారంభం




**విజయవాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** కేటగిరీలో అగ్రగామి ఉత్పత్తులు, విప్లవాత్మక ధరలు మరియు హామీతో కూడిన యాజమాన్య అనుభవాన్ని కలపడం ద్వారా భారతదేశం యొక్క ఎలక్ట్రిక్ మొబిలిటీ పరివర్తనను వేగవంతం చేయడానికి ఒక నిర్ణయాత్మక ముందడుగుగా, ఓలా ఎలక్ట్రిక్ ఈరోజు తన ఎండ్ ఆఫ్ డిపెండెన్సి ఇంటర్నల్ కంబ్యూషన్ ఇంజన్ ఏజ్ (ఎండ్ ఐస్ ఏజ్) క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా, కంపెనీ తన జెన్ 3 ఎస్1 ఎక్స్ (2 కే డబ్ల్యూ హెచ్ ) మరియు రోడ్‌స్టర్ ఎక్స్ (2.5 కే డబ్ల్యూ హెచ్) మోడళ్లను కేవలం రూ. 49,999 కే అందిస్తోంది. దీనితో పాటు, పోర్ట్‌ఫోలియో అంతటా రూ. 50,000 వరకు ప్రయోజనాలు కూడా లభిస్తున్నాయి. ఇది కేవలం 31 మార్చి 2026 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతు ంది. దీనితో, ముఖ్యంగా ఇంధన ధరలు నిరంతరం పెరుగుతున్న తరుణంలో, ఓలా భారతీయ వినియోగదారులకు ఎలక్ట్రిక్ వాహనాలను అత్యంత ఆకర్షణీయమైన ఎంపికగా మారుస్తోంది.

**హామీతో కూడిన యాజమాన్య అనుభవం:** ఈ క్యాంపెయిన్‌లో భాగంగా, ఓలా స్పష్టమైన, వినియోగదారు-కేంద్రీకృత యాజమాన్య హామీలను అందిస్తోంది. ప్రస్తుతం 80 శాతం కంటే ఎక్కువ సర్వీస్‌లను అదే రోజున పరిష్కరిస్తున్న ఈ కంపెనీ, నిర్దేశిత సమయానికి మించి ఏవైనా సర్వీస్ ఆలస్యాలు జరిగితే ఉచిత ఓలా క్యాబ్ వోచర్‌లను అందించడం ద్వారా నిరంతరాయ ప్రయాణ సౌకర్యం పట్ల తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తోంది. 60 శాతం వరకు హామీతో కూడిన బైబ్యాక్ విలువ, ఇది మనశ్శాంతిని మరియు భవిష్యత్తులో సులభమైన అప్‌గ్రేడ్‌ను అందిస్తుంది. తమ ఎస్ 1 స్కూటర్లు మరియు రోడ్‌స్టర్ మోటార్‌సైకిళ్ల పోర్ట్‌ఫోలియో అంతటా ఇప్పుడు 8 సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రామాణికంగా లభిస్తుందని ఓలా ఎలక్ట్రిక్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ భవిష్ అగర్వాల్ తెలిపారు. "చమురు సంక్షోభం ప్రతి భారతీయుడికి ఇంధన భద్రతపై మళ్లీ స్పష్టమైన దృష్టిని తీసుకువచ్చింది, మరియు పెరుగుతున్న ఇంధన ధరలు మనం ఇంధన స్వాతంత్ర్యం వైపు మన ప్రయాణాన్ని ఎందుకు వేగవంతం చేయాలో స్పష్టంగా గుర్తు చేస్తున్నాయన్నారు. ఎండ్ ఐస్ ఏజ్ తో, మేము ఇప్పుడు తిరిగి వృద్ధి వైపు మళ్లుతున్నామని చెప్పారు.

# మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

-బి. సి.సంఘ జాతీయ నాయకులు పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్






**మార్కాపురం, మార్చి 27 (వార్తాప్రభ) :** మార్కాపురం జిల్లా కేంద్రానికి అతి సమీపంలోని రాయవరం వద్ద జరిగినటువంటి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు టిప్పును ఢీకొన్న సంఘటనలో అసువులు బాసిన 14 మందిని పోగొట్టుకున్న వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలడాన్ని బీసీ సంఘాలు అభినందిస్తున్నాయి. ఈ భయానక సంఘటనలో తీవ్ర గాయాల పాలు అయినటువంటి ప్రయాణికులందరినీ కూడా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తన పరిధి దాటి కాపాడే ప్రయత్నం చేసి హుటాహుటిన తన వాహనంతో పాటు మిగిలిన అందుబాటులో ఉన్నటువంటి వాహనాల ద్వారా వైద్యశాలకు తరలించినటువంటి మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పన్దర బోయిన సుబ్బారావు యాదవ్ ను ప్రజలందరూ అభినందిస్తున్నారు. తన చేతనైనంతవరకు గాయపడ్డ వారందరికీ కూడా అపన్న హస్తము అందించి, తానే స్వయంగా వారందరినీ ప్రమాద స్థలి నుండి వాహనాల వద్దకు తన సిబ్బంది సహకారంతో మోసుకుని వస్తూ ఉండటాన్ని అందరూ ఆశ్చర్యంతో మాట్లాడుకుంటున్నారు. మానవతా దృక్పథం ఉన్నటువంటి ఇటువంటి పోలీసు ఉన్నతాధికారులు ఈ సమాజానికి నేటి పరిస్థితుల్లో ఎంతో అవసరం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి లక్ష్మి ప్రసాద్ యాదవ్ కొనియాడారు. ఘటన జరిగిన సమాచారం అందుకున్న వెంటనే సుబ్బారావు యాదవ్ మరియు అతని డ్రైవర్ అగ్నిమాపక శాఖ అధికారి రామకృష్ణ, మరో మాజీ ఆర్మీ ఆఫీసర్ సంఘటనా స్థలం వద్ద అప్పటికే మంటలు అంటుకున్న బస్సులో ఉన్న ప్రయాణికులను రక్షించేందుకు శతవిధాలా ప్రయత్నించి సుమారు 24 మంది ప్రాణాలను కాపాడడంలో ప్రముఖంగా వ్యవహరించారని పి ఎల్ పి యాదవ్ కొనియాడారు. తీవ్రమైనటువంటి కాలిన గాయాలతో హాహాకారాలు పెడుతున్నటువంటి ప్రయాణికుల యొక్క భద్రతే ముఖ్యంగా స్పందించినటువంటి పోలీసు అధికారులకు, వారికి సహకరించినటువంటి అప్పటికే గుమ్మి కూడినటువంటి సామాన్య ప్రజానీకానికి తమ సంఘం తరపున చేతులెత్తి నమస్కరిస్తున్నామని పి ఎల్ పి యాదవ తెలియజేశారు. జరిగినటువంటి ఈ దుర్ఘటన మరువలేనిదని అత్యంత దారుణమైనదని ఈ ఘటనకు కారకులైనటువంటి వారిని తీవ్రంగా శిక్షించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

-చోడవరంలో ఉచిత చలివేంద్రాన్ని ప్రారంభించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



**రామచంద్రపురం,మార్చి 27 (వార్తాప్రభ) :** సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. రామచంద్రపురం రూరల్ చోడవరం గ్రామంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఉచిత చలివేంద్రాన్ని ఆయన నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మజ్జిగను, తాగునీటిని ప్రజలకు, ప్రయాణికులకు పంపిణీ చేశారు. ముఖ్యంగా వేడి తీవ్రంగా పెరుగుతున్న ఈ కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు షాలేం క్రీస్తు ఆరాధన మందిరం, జేజేఎం డ ఐ ఓ ఎమ్ మినిస్ట్రీస్ వారిని, ఇతర దైవ సేవకులను వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. సమాజం పట్ల బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కె ఆశా కుమార్, బ్రదర్ కె సంతోష్ కిరణ్, కె జ్యోతి బాబు, ఎం రాజారావు, కె స్వరూప, కే ప్రదీప న న్యూస్ పలువురు నాయకులు, స్థానికులు, యువత పాల్గొన్నారు.వేసవి కాలంలో ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడే ఈ చలివేంద్రం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా సమాజానికి సేవ చేయాలని, ముఖ్యంగా వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సహకారం, మానవతా విలువలను పెంపొందిస్తాయని ఆయన అన్నారు.

# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ దంపతులు



**కాకినాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** జిల్లా పోలీసు మైదానం ఆవరణలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ దంపతులు పాల్గొని, శాస్త్రోక్తంగా నిర్వహించిన కల్యాణ క్రతువులో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లగా,వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ వేడుక కమనీయంగా సాగింది. జిల్లాలోని వివిధ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని,సమాజంలో శాంతిసౌభాగ్యాలు వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ జరిగింది.

# సీతారాముల కళ్యాణం వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ చలసాని ఆంజనేయులు దంపతులు



**హనుమాన్ జంక్షన్,మార్చి 27 (వార్తాప్రభ) :** వీరవల్లి ఖామదేను ఫ్యాక్టరీ నందు గల శ్రీ కోదండ రామ మందిరం నందు శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఘనంగా సీతారాముల కళ్యాణం వేద పండితులు భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలతో సీతారామచంద్ర మూర్తుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ వేడుకల్లో చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు దంపతులు పాల్గొన్నారు. పండితులు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# వాడవాడలా సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు



**అవనిగడ్డ,మార్చి 27 (వార్తాప్రభ) :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని అవనిగడ్డ నియోజకవర్గంలో వాడవాడలా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలువ పందిళ్ళలో జగత్కళ్యాణ కారకుడు జగదభిరాముని , సీతమ్మ అమ్మవారి కళ్యాణోత్సవాన్ని అర్చకులు కమనీయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడికక్కడ చలువ పందిళ్ళ వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని ,పానకం, వడపప్పు ప్రసాదాలను స్వీకరించారు.చలువ పందిళ్ళ పరిసరాలు శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి.

# తండ్రి మాట జవదాటని వీరుడు శ్రీరాముడు

-ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట,మార్చి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమండ రామాలయంలో జరిగిన జనక మహారాజు కుమార్తె సీతమ్మ తల్లికిని రఘు వంశానికి చెందిన దశరథ మహారాజు కుమారుడు రామయ్య తండ్రిని శ్రీరామనవమి సందర్భంగా జరిగిన కళ్యాణ ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు పాల్గొన్నారు. వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో భద్రాచల దేవాలయం శ్రీ సీతారామ కళ్యాణం నమూనాలో పూజారులు కళ్యాణ కార్యక్రమంలను నిర్వహించారు. గిరిబాబు ప్రత్యేక పూజలు అనంతరం పానకం వడపప్పు ప్రసాదాలను అందుకున్నారు. త్రేతా యుగములో తండ్రికి ఇచ్చిన మాట కొరకు జవదాటకుండా అరణ్యవాసానికి వెళ్ళిన అకుంఠిత దీక్షపరుడు ఏకపత్నీవ్రతుడు శ్రీరాముడు భారతావనికి ఆదర్శమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజా, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, విజయ పాల డైరీ జిల్లా డైరెక్టర్ నెక్కలపు వాణిశ్రీ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీబీఏలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం

● ముఖ్య అతిథిగా పాల్గొన్న రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ సత్యానంద దంపతులు ● సంవత్సర పదవీ కాలంలో రెండు సార్లు శ్రీరామనవమి ఉత్సవం జరిపే అదృష్టం తనకే కలిగింది : బీబీఏ అధ్యక్షులు ఏకే భాషా



**విజయవాడ లీగల్,మార్చి 27 (వార్తాప్రభ) :** బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం వైభవతంగా జరిగింది. కళ్యాణ మహోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులైన కే సుధాకరరాజు, కే చంద్రమౌళి, సుబ్రహ్మణ్యం, కందుల శ్రీనివాసరావు మరియు ఇతర సభ్యులతో కమిటీ వారు శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించినారు. ఈ కళ్యాణ మహోత్సవానికి శ్రీనివాస రావు ఈ సంవత్సరం కంచు విగ్రహాలన్నీ బహుకరించారు. కమిటీలు సభ్యులు అయినటువంటి సుబ్రహ్మణ్యం కంచు గోపురాన్ని బహుకరించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గౌరవ రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ సత్యానంద గారి దంపతులు రాములవారి విగ్రహాన్ని, ప్రముఖ న్యాయవాదులు బుచ్చిరాజు మరియు ఆదినారాయణ దంపతులు సీతాదేవి లక్ష్మణ విగ్రహాలను మరియు బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఏ కే బాషా హనుమంతుని విగ్రహాలను మండపంలోనికి తీసుకువచ్చి ప్రతిష్ట చేసినారు. ఈ కళ్యాణ మహోత్సవం లో ఆదినారాయణ దంపతులు, బుచ్చిరాజు దంపతులు పాల్గొని కళ్యాణాన్ని జరిపించారు. సుమారు 500 మందికి పైగా న్యాయవాదులు వారి కుటుంబాలతో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కళ్యాణ మహోత్సవం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు కొనసాగింది. తదనంతరం సుమారు వేయి మందికి అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ సందర్భంగా రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఏ సత్యానంద గారి దంపతులు న్యాయవాదులందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ కె బాష మాట్లాడుతూ ఈ బెజవాడ బార్ అసోసియేషన్ దేవాలయంగా భావించి రామ బంటుల నిస్వార్ధంగా తన పదవీ కాలాన్ని ముగించారని, అంతేకాకుండా గత ఏడాది శ్రీరామనవమితో మొదలైన తన పదవీకాలం ఈ ఏడాది శ్రీరామనవమి తర్వాత మ-ంగియనున్నదని ఇప్పటివరకు ఒకటే పదవీకాలంలో రెండు సార్లు శ్రీరామనవమిని జరుపుకున్న మొదటి ప్రెసిడెంట్ తనే అని తనకే ఆ అదృష్టం దక్కిందని శ్రీరాములవారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా న్యాయవాదులందరికి తమ గవర్నింగ్ బాడీ తరపునుంచి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంత ఘనంగా శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించినందుకు శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ నిర్వాహక కమిటీ సభ్యులైన కే సుధాకర్ రాజు, కే చంద్రమౌళి, సుబ్రహ్మణ్యం, కందుల శ్రీనివాసరావు మరియు ఇతర సభ్యులను అధ్యక్షులవారు పట్టు పితాంబరాలతో ఘనంగా సత్కరించారు.

# వాడవాడలా ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలు



**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వాడవాడలా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో పలు దేవలయాలలో చలువపందిళ్ళు ఏర్పాటు చేసి కళ్యాణాలను నిర్వహించి పానకాలను పంపిణీ చేశారు. పలు చోట్ల అన్నసమారాధన కార్యక్రమాలను కూడా నిర్వహించారు. స్ధానిక బేతవోలులోని ఇందిరనగర్ కాలనీలోని శ్రీ సీతారామ లక్ష్మణ అంజనేయస్వామివార్ల అలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, అర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్, టిడిపి నాయకులు దింట్యాల రాంబాబు, వెనిగండ్ల రామకృష్ణ, జగన్మోహనరావులు ప్రతేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, పాల్గొన్నారు. స్ధానిక అంజనేయపపేటలోని రామాలయంలో జరిగిన కళ్యాణమహొత్సవంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండోవ భద్రాద్రి మోటూరులో స్వామి వారి కళ్యాణం



**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** రెండోవ భద్రాద్రిగా ప్రసిద్ధి పొందిన గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణమహొత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంతో ప్రాచీనత కలిగిన మోటూరు ఆలయాంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నిత్యహోమం, గ్రామ బలిహరణము నిర్వహించి స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. భద్రాచలంలో స్వామి వారి కళ్యాణం ముగిసిన అనంతరం ఇక్కడ జరిగే తిరుక్కళ్యాణ మహొత్సవాన్ని ఆలయ వంశపారంపర్య ఆధ్వర్యంలో కళ్యాణ మహొత్సవం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేడియం కమిటి చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్, టిడిపి నాయకులు దింట్యాల రాంబాబు, వెనిగండ్ల రామకృష్ణ, జగన్మోహనరావులు ప్రతేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. అనతరం కళ్యాణోత్సవనంతరం స్వామి వారిని గరుడ వాహనంలో గ్రామ పురవీధులలో ఊరేగించారు.

# నాగేశ్వరావుపేటలో సీతారాముల కళ్యాణం పాల్గొన్న ఎంఎల్ఏ దంపతులు....



**కృత్తివెన్ను,మార్చి 27 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు పెడన శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ దంపతులు నిర్వహించారు. రాములోరి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ శ్రీరామనవమి శుభవేళ సీతారాముల వారిని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతంఅని రామరాజ్యం లాంటి కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు నా పెడన నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ దేవదేవుడ్ని వేడుకున్న అని అన్నారు. రాముడు ధర్మస్వరూపులు, తండ్రి మాట కోసం శ్రీరాముడు, రాముడి కోసం సీతమ్మతల్లి సర్వభోగాలు వదిలి అడవులకు వెళ్లారని జీవితం అంటే గొప్పగా బ్రతకటంకాదు ధర్మంగా బ్రతకటం అని ఎన్ని కష్టాలు వచ్చినా ధర్మాన్ని వదలకుండా ఆచరించి చూపిన ఆదిపురుషులు రామచంద్ర ప్రభువు అని కొనియాడారు. తల్లిదండ్రులను గౌరవించే ఉత్తమ సంప్రదాయాలను రామాయణం బోధిస్తుంది. ఆ శ్రీరామచంద్రుడు అందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ తెలుగుప్రజలందరికీ శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు పేట గ్రామ ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి

-ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ.



**కిర్లంపూడి,మార్చి 27 (వార్తాప్రభ) :** శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, బిల్డర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ అన్నారు.శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కిర్లంపూడి ఉట్ల గుడి వీధి రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించడమే కాకుండా, ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ సీతారాముల వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భంగా సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని గ్రామాల్లో ఉన్న అన్ని రామాలయాల్లోనూ శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు.శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాల్లో ఉన్న పలు రామాలయాలను సందర్శించి సీతారాముల వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.బొడ్డేటి వెంకటేశ్వరరావు, దాడి సతీష్ బాబు పలువురు రామాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉట్ల గుడి రామాలయంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో జిల్లాపరిషత్ మాజీ ప్రతిపక్షనేత తోట నవీన్ కుమారుడు తోట వరుణ్, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, మాజీ సొసైటీ చైర్మన్ చదలవాడ బాబి,కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు కుర్ల చినబాబు,టిడిపి నాయకులు తూము కుమార్,కాళ్ళ వెంకటేష్, దాడి రాజగోపాల్ పలువురు గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదములు స్వీకరించారు.

# మార్పు మొదలైంది ఆయనతోనే






**విసన్నపేట,మార్చి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో టిడిపి పార్టీకి గత ఎన్నికలకు ముందు క్రాంతిపుంజం వలె వచ్చి అచేతనంగా ఉన్న టిడిపి పార్టీకి జవసత్వాలను తీసుకువచ్చిన యువ నాయకుడు నిస్వార్థపరుడు వల్లభనేని గిరిబాబు అని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదని సర్వత్రా అనుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వ పరిపాలనలోనే ఎన్నికలకు సంవత్సరం కాలం ఉన్న సమయం నుండి పేద విద్యార్థులకు లాప్టాప్ లు అందజేత, చర్చిలు మసీదులు గుడిలో నిర్మాణాలకు ఆర్థిక చేయూత పేద కుటుంబాలలో ప్రమాదం వలన ఇంటి యజమాని మరణిస్తే వారి కుటుంబానికి టిడిపి పార్టీ తరఫున తామున్నామని భరోసా ఇస్తూ కార్యక్రమ ఖర్చులకు వితరణ అందించటం తదితర కార్యక్రమాలతో ఎన్ఆర్ఐ గిరి అంటే ఒక బ్రాండ్ గా పరిసర ప్రాంత గ్రామాలలో పేరు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాల సేవలకు 2024 ఎన్నికలకు ముందు ఎన్ఆర్ఐ గిరిబాబు సేవ అదనంగా తోడైందని అదే అందరి ధైర్యం అని పరిసర ప్రాంత వాసులు అంటున్నారు. రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధించే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది.

# శ్రీ సీతారామ కళ్యాణం లో టిడిపి సీనియర్ నాయకులు



**విస్సన్నపేట,మార్చి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కొర్లమండ రామాలయంలో శ్రీ సీతారామ కళ్యాణం కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు అలియాస్ ఎన్ఎస్ టీవీ ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# లారీ ఢీకోని సైకిల్‌లిస్టు మృతి

– బిడ్జి నిర్వహుల నిర్లక్షం వల్లే ప్రమాదం

**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** ఓవర్ బిడ్జి నిర్మణం చేపట్టే నిర్వహులు ఇష్టను షారంగా రోడ్డును తొలగించడం దానిని క్రమ పద్దతిలో కాకుండ వాహనలను వెళ్ళేటప్పుడు ఎదురు, ఎదరుగా రావడం కనీసం ఆ ప్రాంతంలో వ్యక్తిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను మళ్ళించ కుండ వదలి ఎయడం వల్ల వాహనలు క్రమం లేకుండ ఇష్టాను సారంగా నడపడం వల్ల శుక్రవారం ఒక సైకిల్‌స్టుపై లారీ వెళ్ళాడంతో తంబి అనే వ్యక్తి ప్రాణాలు కోలుపోవలసి వచ్చింది. సేకరించిన వివారల ప్రకారం స్థానిక కోతి బొమ్మ సెంటర్ వద్ద లారీ ఢీకొని గుడివాడ బేతవోలు నిమ్మతోటకు చెందిన జంగం తంబిని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహని ప్రభుత్వ ఏరియ అసుప్రతికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నెల్లూరు సర్కారీ బడులకు 'కార్పొరేట్' కళ

● బీవీఎస్ హైస్కూల్ ఆధునీకరణకు శ్రీకారం ● నెల్లూరులో 1.40 కోట్లతో బీవీఎస్ హైస్కూల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన ● పేద పిల్లలకు విద్యే ఆస్తి.. మంత్రి నారాయణ ● మూడేళ్లలో నెల్లూరు సిటీ రూపురేఖలు మారుస్తా - మంత్రి నారాయణ ధీమా. ● 15 ప్రభుత్వ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్న మంత్రి నారాయణ. ● ఇచ్చినవే కాకుండా.. ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్నాం - మంత్రి నారాయణ.





**నెల్లూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** నెల్లూరు నగరంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా మంత్రి నారాయణ సరికొత్త శకానికి శ్రీకారం చుట్టారు. స్టోన్ హౌస్ పేటలోని చారిత్రాత్మక బీవీఎస్ హైస్కూల్ ఆధునీకరణ కోసం తొలివిడతగా 1.40 కోట్ల సీఎస్ఆర్ నిధులతో శంకుస్థాపన చేసిన ఆయన, రెండో విడతలో మరో 7 కోట్లతో 24 అదనపు తరగతి గదులను నిర్మిస్తామని ప్రకటించారు. యువనేత లోకేష్ విజన్ ప్రకారం విద్యతోనే పేదరికాన్ని నిర్మూలించాలని, సిటీలోని 15 ప్రభుత్వ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో నాలెడ్జ్ హబ్స్ గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. అంగన్‌వాడీల బలోపేతం, వీఆర్సీలో డైనింగ్ హాల్ ప్రారంభంతో పాటు, ఇచ్చిన హామీలతో ,ఇవ్వని హామీలు కూడా నెరవేరుస్తూ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు . రాబోయే మూడేళ్లలో నెల్లూరు ముఖచిత్రాన్ని మార్చేస్తానని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.ఈ నెల 30న నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల పంపిణీకి, ఒకటో తేదీన వింజమూరులో పెన్షన్ల పంపిణీకి సీఎం చంద్రబాబు నాయుడు రానుండటంతో ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ ,జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు ,మేయర్ సుజాత అశోక్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజేతా రెడ్డి ,నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,టీడీపీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి ,7డ9 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జ్ బాలాజీ, 7వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి,స్థానిక నేతలు కొండ స్వామి,కిన్నెర సాగర్ ,కొండప్రవీణ్,పృథ్వి,బ్రహ్మగుప్త,స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడులో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు






**నూజివీడు,మార్చి 27 (వార్తాప్రభ) :** ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన సీతారాముల వారి ఆలయంలో ధూప, దీప,నైవేద్యాలకు నోచుకోకుండా పూజలు కూడా నిర్వహించకుండా ఉన్న ఆలయాన్ని ఈ శ్రీరామనవమికి అంగరంగ వైభవంగా తయారుచేసి శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూజివీడు పట్టణంలోని అజరయ్యపేటలో తొమ్మిదేళ్ళ అనంతరం రామాలయంలో అంగరంగ వైభవంగా సీతారాములవారి కళ్యాణం నిర్వహించారు.1982వ సంవత్సరంలో ప్రతిష్టించబడిన ఈ రామాలయం 2017వ సంవత్సరం పూజలు అందుకున్న వైనం అప్పటి నుండి నేటి వరకు మూతపడిన ఈ రామాలయాన్ని స్థానికుల సహకారంతో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రముఖ న్యాయవాది ఎల్ సి హెచ్ వెంకటేశ్వరరావు సీతారాముల సమేతంగా లక్షణస్వామి, హనుమంతుని విగ్రహాలను స్థానికుల సహకారంతో పునఃప్రతిష్ట చేశారు. తొమ్మి దేళ్ళ పాటు నిరాదరణకు గురైన ఈ ఆలయంలో పూజలు,రాములవారి కళ్యాణం జరుపుకోవడానికి అవకాశం రావడం మహద్భాగ్యంగా స్థానికులు తెలుపుతున్నారు. ప్రముఖ న్యాయవాది దొరై సహకారంతో ఆలయంలో స్వామివార్ల విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపిన న్యాయ వాది వెంకటేశ్వరరావు తెలిపారు.ఇకనుండి ప్రతి ఏటా క్రమం తప్పకుం డా సీతారాముల వారి కళ్యాణం జరపడంతో పాటు ఆలయంలో పూజలు కూడా నిర్వహించుకుంటామని భక్తుడు వెంకటేశ్వరరావు తెలిపారు.గతంలో రాములవారి ఆలయం చుట్టు పక్కల అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా ఉండేదని,నేడు సీతారాముల కళ్యాణం జరుపుకోవడం ఆనందంగా ఉందని పులపాక యుగంధర్ సాయికృష్ణ తెలిపారు.హైందవులు అందరూ ఏకమై మారుమూల ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను ఆధునీకరించి,నిత్యం పూజలు అందుకునేలా చెయ్యాలని యుగంధర్ సాయికృష్ణ కోరారు.కళ్యాణం అనంతరం భక్తులకు పానకం,ప్రసాదాన్ని ఆలయ కమిటీ సభ్యులు అందించారు.

# గెద్దనాపల్లిలో ప్రారంభమైన మహిళా భజన పరిషత్ పోటీలు



**కిర్లంపూడి,మార్చి 27 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో కొత్తపేట రామాలయ 5వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మహిళా భజన పరిషత్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలు 4 రోజులు సాగుతాయని,5వ రోజు ఈ నెల 31న భజన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా వన్నెపూడి గ్రామానికి చెందిన నంది అవార్డు గ్రహీత పిఎస్.రామకృష్ణ వ్యవహరిస్తారని ఆలయ కమిటీ తెలిపింది.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ కుమార్,గ్రామ పెద్దలు పంతం సత్య నాగేంద్ర ప్రసాద్,పంతం సురేష్,ఆలయ కమిటీ సభ్యులు సీతాల కొండబాబు,ఆకుల వెంకటేశ్వరరావు,జ్యోతుల దొరబాబు,నాము నాగేశ్వరరావు,ఆకుల సత్యనారాయణ,సాపిరెడ్డి దొరబాబు,ఆకుల సురేష్,ఆకుల నవీన్,ఇనకోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ కొల్లా బత్తుల సూర్యకుమార్ కు ఘన సత్కారం



**ఉండి,మార్చి 27 (వార్తాప్రభ) :** పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు సంస్థ అధ్యక్షులు డా. గాదిరాజు రంగరాజు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా జరిగాయి. పలువురు రంగస్థల కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా పోడూరు మండలం చింతలగరువు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ ని సత్కరించారు. సూర్యకుమార్ మాస్టారు ఉపాధ్యాయుడిగానే కాకుండా సమాజసేవలో ముందుంటూ,సాహిత్య రంగంలో కవిగా, రచయితగా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తూ, నటనారంగంలో కూడా సేవలందించడం ప్రశంసనీయమని గ్రామ సర్పంచ్ కొండవీటి సాంబశివరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యం.పి.టి.సి దంగేటి రామలింగేశ్వర రావు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు. సూర్య కుమార్ మాట్లాడుతూ విద్యార్ధులకు పాఠ్య బోధనలో నటన ఎంతో సత్ఫలితాలను అదిస్తుందని అన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188